


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 342, పేజీలు - 08

శనివారం, మార్చి 30, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# జగన్‌ను ఫాలో అవుతున్న రేవంత్

## - కేసీఆర్ వద్ద ఉన్న ప్రతి వ్యూహమేంటీ.?





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చరిత్ర రిపీట్ అవుతుందని అంటారు. అంటే గతంలో జరిగిన విషయాలు మళ్లీ మళ్లీ జరుగుతుంటాయని అంటారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలో రాజకీయాలు చూస్తుంటే అదే అనిపిస్తుంటుంది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన తర్వాత కేసీఆర్ వేసిన వ్యూహాలను ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్ ఫాలో అయ్యారు.

### తెలంగాణలో ఏపీ రాజకీయం

తెలంగాణలో రాజకీయాలు చూస్తుంటే ఐదేళ్ల క్రితం ఆంధ్రప్రదేశ్‌లో చూసిన రాజకీయాలు గుర్తుకు వస్తున్నాయి. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. అయితే కీలకమైన నేతలు, అధినాయకత్వానికి చాలా దగ్గరగా ఉంటే లీడర్లే పార్టీకి రాజీనామా చేస్తున్నారు. వాళ్ల ఇద్దరి వ్యూహాలను ఇప్పుడు రేవంత్ ఫాలో అవుతున్నారు.

### గతుకుల రోడ్‌లో కారు

ఓవైపు కేసులు, మరోవైపు వలసలతో కారు స్లోడౌన్ అవుతోంది. ఎన్నికల ముందు ఓవైపు కాంగ్రెస్ మరోవైపు బీజేపీ చేస్తున్న దాడికి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. విమర్శలు వస్తే ఎదురు దాడి చేసే బీఆర్ఎస్ తొలిసారిగా డిఫెన్స్‌లో పడింది. ఎప్పుడు ఏ లీడర్ కారు దిగిపోతున్నాడో తెలియదు. ఎప్పుడు ఏ కేసులు నేతల మెడకు చుట్టుకుంటో తెలియడం లేదు. ఏకంగా పార్టీ అభ్యర్థులుగా ఉన్న వారే కారు దిగిపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అధినాయకత్వం వద్ద నమ్మకంగా ఉన్న వాళ్లే ప్లేట్ ఫిరాయిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే కారు గతుకుల రోడ్‌లలో ప్రయాణం చేస్తోంది. ఇదే గులాబీ వనంలో సెగలు పుట్టిస్తోంది.

### టీడీపీ, బీఆర్ఎస్ సేమ్‌టు సేమ్

ఇప్పుడు బీఆర్ఎస్ ఎదుర్కొంటున్న పరిస్థితినే ఒకప్పుడు టీడీపీ ఫేస్ చేసింది. 2019 ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత టీడీపీ కేడర్ ఒక్కసారిగా డిప్రెషన్‌లోకి వెళ్లిపోయింది. 23 సీట్లు అంటే నేతలే జీర్ణించుకోలేకపోయారు. ఎందుకు ప్రజల్లో ఇంత కోపం చేసిన తప్పేంటి అనే ఆలోచనలో పడిపోయారు. ఈ ఆలోచనలు సాగుతున్న టైంలోనే చాలా మంది నేతలు ఎగిరిపోవడం ప్రారంభించారు.

### సుజనా బ్యాచ్‌లో మొదలు

సీఎం రమేష్, సుజనా చౌదరి, టీజీ వెంకటేష్ అప్పటికే ఎంపీలుగా ఉన్నారు. అప్పటి వరకు ఎన్నికల్లో చాలా యాక్టివ్‌గా పని చేశారు. ఫలితాలు వచ్చిన కొద్ది రోజుల్లోనే పార్టీ ఫిరాయించారు. ముగ్గురు కలిసి బీజేపీలో చేరారు. ఏకంగా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీనే బీజేపీలో విలీనం చేశారు. ఇది అప్పట్లో పెను సంచలనంగా మారింది.

### 2023 వరకు నిస్తేజం

సుజనా బ్యాచ్‌తో మొదలైన వలస పర్వం ఎమ్మెల్యేలు కరణం బలరాం, వంశీ, మద్దాలి గిరితోపాటు చాలా మంది మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు టీడీపీని

6లో ▶

## మోదీ-బిల్‌గేట్స్

# చాయ్ పే చర్చా



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత పర్యటనకు వచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. వీరిద్దరి మధ్య జరిగిన చాయ్ పే చర్చలో కీలక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటికే తన భారత పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకున్న బిల్‌గేట్స్ తాజాగా ప్రధాని మోదీతో భేటీ అయిన వీడియోను కూడా విడుదల చేశారు. దాదాపు 45 నిమిషాల పాటు ఉన్న ఆ వీడియోలో ప్రస్తుత టెక్నాలజీ సహా దేశంలోని వివిధ అంశాలపై మోదీ, గేట్స్ చర్చించారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నుంచి డిజిటల్ రివల్యూషన్ వరకు అనేక అంశాలపై సమాలోచనలు జరిపారు. ఈ సందర్భంగా భారత్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను బిల్‌గేట్స్‌కు ప్రధాని మోదీ వివరించారు. మన దేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, టీకా, టెక్నాలజీ, నారీ శక్తి, వాతావరణ మార్పుల గురించి చర్చించారు. ఈ క్రమంలోనే గత ఏడాది భారత్‌లో జరిగిన జీ 20 శిఖరాగ్ర సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఏ విధంగా ఉపయోగించారో ప్రధాని వివరించారు. ఇక కాశీ తమిళ సంగమం కార్యక్రమంలో తాను చేసిన హిందీ ప్రసంగాన్ని తమిళంలోకి ఏఐ ద్వారా ఎలా అనువదించారు

6లో ▶

## కేటీఆర్ చర్లపల్లి జైలులో

# చిప్పకూడు తింటాడు

### - ఫోన్ ట్యాపింగ్ పై సీఎం రేవంత్ రెడ్డి



6లో ▶

# మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి

## - ఎమ్మిగనూరు సభలో జగన్ పిలుపు



**కర్నూల్ (ప్రశ్న న్యూస్)** మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టాలని వైసీపీ అధినేత జగన్ ఎమ్మిగనూరు సభలో జగన్ పిలుపునిచ్చారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాం. మహిళల రక్షణ కోసం దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి నెలా ఒకటో తేదీన రూ.3వేల పెన్షన్ ఇస్తున్నాం. రూ.3వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ ఒక్కటే. రూ.2 లక్షల 70 వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. ఇంత మంచిచేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండని కోరుతున్నానన్నారు. ఎమ్మిగనూరు 'మేమంతా సిద్ధం' సభలో సీఎం జగన్ ప్రసంగించారు. మే 13న కురుక్షేత్ర యుద్ధం జరుగబోతుంది. పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధం జరగబోతుంది. ఈ పొత్తులను, జిత్తులను,

6లో ▶

## టీడీపీది విజన్ ,

# వైసీపీ ది పాయిజన్

### - రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్నారు - జగన్ పై చంద్రబాబు తీవ్ర విమర్శలు



నెల్లూరు (ప్రశ్న న్యూస్) పాలనలో సీఎం జగన్ ప్రజలకు రూ.10 ఇచ్చి రూ.100 లాగేస్తున్నారని తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సీఎంను ఎక్కడా చూడలేదని టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. నెల్లూరు జిల్లా కావలిలో శుక్రవారం నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. జగన్ కు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదని చట్టాలపై గౌరవం లేదని అన్నారు. 'బాబాయిని చంపిన వారికి ఎంపీ సీటు ఇచ్చి ఓట్లు అడుగుతున్నారు. న్యాయం చేయాలని కోరిన చెల్లెలిపైనే కేసులు పెట్టి వేధిస్తున్నారు. జగన్ వంట

6లో ▶

# వ్యవసాయ పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### - రూ.2 లక్షల రుణమాఫీపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ వినిపించింది. ఇప్పటికే రైతు భరోసా కోసం ప్రత్యేక విధివిధానాలు రూపొందిస్తున్న సర్కారు రైతు రుణమాఫీకి కూడా గైడ్ లైన్స్ రెడీ చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన కీలక హామీల్లో రైతు రుణమాఫీ ఒకటి కాగా, ఒక్కొక్క రైతుకు రూ.2 లక్షల మేర రుణాన్ని మాఫీ చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కాగా ఈ విషయంపై స్పందించిన వ్యవసాయం శాఖ మంత్రి కీలక ప్రకటన చేశారు. వ్యవసాయ పురోగతికి కాంగ్రెస్ సర్కార్ కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వ అనాలోచిత చర్యలతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా దిగజారినప్పటికీ.. ఎన్ని ఇబ్బందులున్నా అన్నదాతల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇందులో భాగంగా.. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులకు ఒకేసారి

6లో ▶

# కేకే ఘర్ వాపసీ

### - సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కేకే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సీఎం, టీపీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో బీఆర్ఎస్ ఎంపీ కే కేశవరావు శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్ రెడ్డితో కలిసి కేకే సీఎం రేవంత్ వద్దకు వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరుతున్నట్లు కేకే గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మర్యాదపూర్వకంగా రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ భేటీలో కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇంఛార్జీ దీపాదాస్ మున్షీ, పలువురు నేతలు పాల్గొన్నారు. లోక్‌సభ ఎన్నికలు, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై వారు చర్చించినట్లు తెలిసింది. తన కుమార్తె, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలిసి కేకే అతి త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.తెలంగాణ గురించి టీఆర్ఎస్(బీఆర్ఎస్)కంటే ముందే కాంగ్రెస్ ఆలోచించిందని ఎంపీ కె కేశవరావు తెలిపారు. బాగారెడ్డి ఛైర్మన్‌గా కాంగ్రెస్ ఫోరం ఫర్ తెలంగాణ ఏర్పాటు జరిగిందన్న కేకే.. రాజీనామా చేస్తామని 42 మంది ఎమ్మెల్యేలు సోనియాకు లేఖ రాశారని గుర్తు చేశారు. 1998 నుంచి తెలంగాణ గురించి పోరాటం మొదలైందన్నారు. తెలంగాణ కోసం చాలా మంది నాయకులు నిరాహార దీక్షలు చేశారని కేకే గుర్తు చేశారు.

6లో ▶

# కాంగ్రెస్‌కు ఐటీ శాఖ నోటీసులు

### - రూ.1,700 కోట్లు చెల్లించాలని ఆదేశం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల ముందు కాంగ్రెస్‌కి నిధుల కొరత వచ్చి పడింది. చేతిలో చిల్లిగవ్వ లేకుండా పోయింది. కాంగ్రెస్‌కి సంబంధించిన బ్యాంక్ అకౌంట్‌లన్నీ ఫ్రీజ్ అయిపోయాయి. ఐటీ శాఖ ఇప్పటికే నోటీసులు కూడా జారీ చేసింది. రూ.1,700 కోట్లు కట్టాలని తేల్చి చెప్పింది. ఇదంతా బీజేపీ కుట్ర అని ఈ ట్యాక్స్ వ్యవహారాన్నంతా మరోసారి పరిశీలించాలని కాంగ్రెస్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేసింది. కానీ కోర్టు ఆ పిటిషన్‌ని తిరస్కరించింది. ఆ తరవాత కొద్ది గంటల్లోనే ఐటీ శాఖ నుంచి కాంగ్రెస్ పార్టీకి నోటీసులు అందాయి. 2017-18, 2020-21 సంవత్సరాలకి సంబంధించిన పన్ను కట్టాలని, దీంతో పాటు పెనాల్టీ, వడ్డీ రేటు కలుపుకుని చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ నోటీసులపై పార్టీ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. ఇది ట్యాక్స్ టెర్రరిజం అంటూ విమర్శిస్తోంది. ఇప్పటికే రూ.200 కోట్లు పెనాల్టీ విధించిన ఐటీ శాఖ కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాల్ని నిలిపివేసింది. అటు హైకోర్టులో అయినా తమకు అనుకూలంగా ఏమైనా తీర్పు వస్తుందేమోనని భావించినా ఆ ప్లాన్ కూడా సక్సెస్ కాలేదు. ఇప్పుడు

6లో ▶

## ఫోన్ ట్యాపింగ్ కేసులో

### మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు 14 రోజులు రిమాండ్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన మాజీ డీసీపీ రాధాకిషన్ రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా, ఉద్యోగ విరమణ అనంతరం అక్కడే ఓఎస్డీగా సుదీర్ఘకాలం పనిచేసిన రాధాకిషన్ రావును పోలీసులు గురువారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లో పనిచేసిన సమయంలో డీఎస్పీ(ప్రస్తుతం సస్పెండయ్యారు) దుగ్యాల ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఇచ్చిన సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో రాధాకిషన్ రావు టీం అనధికారిక ఆపరేషన్లు చేపట్టిందనే ఆరోపణలున్నాయి. గురువారం ఉదయం నుంచి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో రాధాకిషన్ రావును విచారించిన అధికారులు శుక్రవారం సాయంత్రం గాంధీ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం నాంపల్లిలోని న్యాయమూర్తి నివాసంలో ప్రవేశపెట్టడంతో రాధాకిషన్ రావుకు 14 రోజుల రిమాండ్ విధించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సీఐ గట్టుమల్లు విచారణలో కీలక విషయాలు వెల్లడించారు. మాజీ డీసీపీ రాధాకిషన్ రావు ఆదేశాలతో పనిచేసినట్లు గుట్టుమల్లు చెప్పినట్లు సమాచారం.కాగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను ఏప్రిల్ 2 వరకు ఐదు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. ఇది ఇలావుండగా, అధికారికంగా పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేశారు.

6లో ▶

# అవధుల్లేని త్యాగధనుడు యేసుక్రీస్తు



మంథని( ప్రశ్న న్యూస్) : తనను సిలువ వేసి, తన దేహానికి శీలలు కొడుతున్న వారిని కూడా క్షమించాలని భగవంతుడిని వేడు కున్న మహోన్నత క్షమాగుణ సంపన్ను డు యేసుక్రీస్తు అని పాస్టర్ వల్లూరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా మం థని పట్టణంలోని సీయోను ప్రార్థన మం దిరంలో మానవుల కోసం యేసుక్రీస్తు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. 'గుడ్ ఫ్రైడే' క్రైస్తవులకు పరమ పవిత్రమైన రోజని పేర్కొన్నారు. సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల జాలి, అవధులులేని త్యాగం, సడలని ఓర్పు, శత్రువుల పట్ల క్షమాగు ణం అనే గొప్ప లక్షణాలను కలిగి ఉం డటం కరుణామయుడైన యేసుక్రీస్తుకే సాధ్యమైందని కొనియాడారు. ఈ లక్షణాలను ప్రతి ఒక్కరూ పుణికి పుచ్చు కోవాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. శాంతి, సహనం, అహింస, సౌభ్రా తృ త్వాలను క్రీస్తు తన ఆచరణీయమైన జీవితం ద్వారా సమస్త మానవాళికి సందేశం గా ఇచ్చాడని ఆయన తెలి పారు. విభేదాలు, తారతమ్యాలు లేకుండామనుషులంతా ఒక్కటిగా కలిసి ఉండేం దుకు యేసుక్రీస్తు బోధనలు ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ప్ర జల మధ్యశాంతి, సామరస్యం విలసి ల్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించా రు. నిన్ను వలే నీ పొరుగువానిని ప్రేమించు అనే క్రీస్తు బోదనలు అంద రూ ఆచరించదగినవన్నారు. ఈ సంద ర్భంగా యేసుక్రీస్తు సిలువలో పలికి న ఏడు మాటలను ధ్యానించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంథ నిపురవీధుల గుండ శిలువ ధ్యాన సువార్త అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు పెంద్రు ప్రసన్నకుమార్, దూడ మహేష్, కల్వల సామ్యేల్, అజ్మీర దయారాజ్, మార్క్, గద్దల రాజేష్ సంఘ పెద్దలు అంకరి కుమార్, రామగిరి కుమార్ ఈర్ల సదానందం, ప్రేమ్ కుమార్, ప్రసాద్, రమేష్, దాసరి సదానందం, పాల్గొన్నారు.

# వడ్డెరులకు కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని

## పెద్దపెల్లి ఎమ్మెల్యే కు వినతి పత్రం అందచేసిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు కుంట పొశెట్టి



మంథని (ప్రశ్న న్యూస్ ) మంథని తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు. పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయరమణరావు ని కలిసి వడ్డెర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు తదనంతరం జిల్లా అధ్యక్షుడు కుంట పోశెట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని వెల్లడించి ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర కులాన్ని మర్చిపోవడంపై అసంతృప్తి చెందిన వడ్డెర కులస్తులంతా వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు కోసం తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యే మంత్రులకు వినతి పత్రాలు అందిస్తున్నామని అన్నారు. పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు వడ్డెర్ల జీవితాలు మాత్రం మారడం లేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చుతామని బహిరంగ సభలో ప్రకటించారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడ్డాక అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ కి వడ్డెర కులాన్ని ఎస్టిలో చేర్చాలని వడ్డెర సంఘం నాయకులు పలు సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అనేక సార్లు కలెక్టర్ ఆఫీసులు అసెంబ్లీ ముట్టడి చేసినారు అయినా ఫలితం లేకుండా పోయింధి. కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో వడ్డెర కులానికి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి సరిపడా నిధులు కేటాయిస్తామని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలుమార్లు రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని బహిరంగ సభలో ప్రకటించారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డెర్లను ఎస్టిలో చేర్చాలని అనేక సందర్భాల్లో ప్రస్తావించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వడ్డెర జీవితాలు మారుతాయని కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా వడ్డెరులు అండగా ఉండి ఓట్లు వేసి గెలిపించారు ఏదేమైనప్పటికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు లేనియెడల రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెర కులాస్తులంతా నామినేషన్ వేయడానికి సిద్ధమవుతామని మీడియాకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శివల్లెపు బాలకృష్ణజిల్లా వైస్ చైర్మన్చింతల సుదర్శన్జిల్లా నాయకులుబత్తుల తిమోతిబత్తుల రామకృష్ణ, వేముల శ్రీను కొమ్మరాజుల సతీష్, వల్లెపు సంపత్, సమ్మయ్య,సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులుకోట సురేందర్బొంత భరత్, పల్లపు వెంకటస్వామి, చింతల సుదర్శన్, ఆవుల కనకరాజు, వల్లెపు నాగరాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రంలో అన్నప్రసాద వితరణకు కు రూ, లక్ష విరాళం

## దాతకు బాండు అందజేస్తున్న ఆలయ పర్యవేక్షకులు



శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కు విజయవాడ వాస్తవ్యులు పద్మావతి , 1,00,000/-విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు టి. హిమబిందు కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు.

# తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్.డిమాండ్





**మంథని( ప్రశ్న న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్ కులాల జనాభా ఎంత ఉంటే దాంట్లో సమ భాగము మాదిగలు ఉంటారు సమభాగము మాలులు ఉంటారు ఈ విషయాన్ని గజ్జల కాంతం గారు పిడమర్తి రవి గారు గుర్తుంచుకోవాలని ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాము. రాష్ట్రంలో 80 లక్షల మంది మాదిగలు ఉంటే మాలలు కూడా 80 లక్షల మంది ఉన్నారని, ఈ విషయాన్ని కప్పి పెట్టి మాదిగలు వాళ్ల స్వార్థం కోసం అబద్ధపు ప్రచారం గ్లోబల్ ప్రచారం తప్పుడు ప్రచారం చేస్తున్నారని , మీ యొక్క తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసి చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్ చేస్తున్నాం. మాదిగలు రాజకీయ లబ్ధి కోసం రోజుకో పార్టీ మారుతూ తమ స్వార్థం కోసం తమలబ్ధికోసం ప్రజలకు తప్పుడు సాంకేతాలను ప్రచారం చేస్తున్నారని, వీరి మాటలను ఎవరు నమ్మకూడదని ఏ రాజకీయ పార్టీలు కూడా నమ్మకూడదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. మాలలు బాగుపడితే ఓర్వలేని మాదిగలు మీయొక్క వైఖరిని మార్చుకోవాలని, ప్రభుత్వ సంస్థలు అన్నీ ప్రైవేటు కరణ చేస్తుంటే, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న అగ్రకుల రాజకీయ పార్టీలు, మాట్లాడుతున్న మాటలను వ్యతిరేకించకుండా పదవుల కోసం నోరు మెదపని మాదిగలు మాలల గురించి మాట్లాడే అర్హత లేదని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం. నిన్న గాక మొన్న బిఆర్ఎస్ పార్టీలో ఉన్న పిడమర్తి రవి, గజ్జల కాంతం ఇప్పుడు కంటోన్మెంట్,పెద్దపల్లి సీట్లు అడిగే నైతికత మీకు లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రంలో మాల మాదిగలు సమానంగా ఉన్నారని ,మాలాలపై మాదిగలు చేసే తప్పుడు ప్రచారాన్ని గ్లోబల్ ప్రచారాన్ని మానుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసి డిమాండ్ చేస్తున్నాం హెచ్చరిస్తున్నాం.

# చేవెళ్ల గడ్డ పై ముచ్చటగా మూడోసారి హైట్రిక్ గా బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తాం

- చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం
- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ భవన్ లో జరిగిన చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ తో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంది,ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ పార్టీ గెలుస్తూ వస్తుందని,ఈ సారి కూడా పార్టీ అభ్యర్థిని గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇస్తామన్నారు.పార్టీ రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఇద్దరు నేతలు ఇప్పుడు ఇతర పార్టీల నుండి పోటీ చేస్తున్నారని ఆ ఇద్దరిని ఓడించటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటుందని,కేసీఆర్ ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాయనంద్ గుప్తా,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,కాలే యాదయ్య,డాక్టర్ సంజయ్,మాజీ ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,మెతుకు ఆనంద్, పైలెట్ రోహిత్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, సింధు ఆదర్శ్ రెడ్డి,మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి,రంగారావు,సాయి బాబా,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం లో అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు ( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రవారం అనగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమములో డి.పెద్దిరాజు, కార్యనిర్వహణాధికారి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ నియామకం

- పార్టీని పటిష్టం చేయడానికి డివిజన్ వారిగా నాయకుల ఎంపిక
- డివిజన్ల వారిగా కోర్ కమిటీస్ ఏర్పాటు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేర్లింగంపల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయం మసీదు బండ కొండాపూర్ లో రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, నియోజకవర్గ ప్రబారి శ్రీనివాస్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బిజెపి సమావేశంలో శేరిలింగంపల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి నీ పార్లమెంటుకు పంపి మరొకసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయడమే మన ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తదుపరి బూత్ కమిటీ పై దృష్టి, ఇతర పార్టీల నుండి వచ్చిన సీనియర్ నాయకులను కలవడం బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇతరత్రా పార్టీ నాయకులను కలిసి ఈసారి నరేంద్ర మోడీ కి ఓటు వేయాలని అభ్యర్థించడం ఇలా పలు అంశాలపై చర్చించి ఏక అభిప్రాయానికి వచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ,జిల్లా స్థాయి నాయకులు డివిజన్ అధ్యక్షులు,కంటెస్టెంట్ కార్పోరేటర్స్, మహిళా మోర్చా ,యువ మోర్చా,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గం డివిజన్ పరిధిలోని హఫీజ్పేట్ చెందిన చందన రేఖ అనే మహిళకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్వోసీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీ ఎస్ న్ కిరణ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కరావు,విమల,పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బి ఆర్ స్ పార్టీ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.

- పెద్దపల్లి పార్లమెంట్ లో బీజేపీ పార్టీ సంచలన విజయంసాధిస్తుంది .
- పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి
- బీజేపీ గెలుపు తో కుటుంబ, రాజరిక పాలనకు చరమ గీతం పడుదాం.
- పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్





మంథని( ప్రశ్న న్యూస్ )పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ , జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఎన్నికల ప్రచారం లో పాల్గొని కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు, అనంతరం బీజేపీ పార్టీ ఆఫీస్ రాంరెడ్డి కాంప్లెక్స్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం లో ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ.మన దేశం మరింతగా అభివృద్ధి చెందాలంటే, బడుగు బలహీన వర్గాలకి న్యాయం జరగాలంటే బీజేపీ పార్టీ ని గెలిపించాలని, కార్యకర్తలు పట్టుదాలతో కృషి చేస్తే పెద్దపల్లి లో బీజేపీ పార్టీ విజయం ఎవరు ఆపలేరని, కాంగ్రెస్ జుట హామీల, అవినీతి బి ఆర్ స్ పార్టీ లను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, ఈసారి 400 సీట్ల తో బీజేపీ పార్టీ సంచలన విజయం సాధిస్తుందని, ఎలాంటి అవినీతి, అక్రమాలు లేని బీజేపీ పార్టీ ని మళ్ళీ ఇంకోసారి అధికారం ఇవ్వాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు, గల్లీ లో ఎవరు ఉన్న ఢిల్లీ లో మాత్రం మోదీ నే ఉండాలి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పార్లమెంట్ కన్వినర్ నగునూరి వెంకటేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కొండపాక సత్య ప్రకాష్,అసెంబ్లీ కన్వినర్ మల్కామోహన్ రావు , కో కన్వినర్ నాంపల్లి రమేష్ , అన్ని మండలల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పథకంలో పనిభారంతో నలిగిపోతున్న బీఎల్టీలు

## - నిబంధనలు ఉన్నా పాటించనివైనం - అర్హత లేకున్నా ఎంబుక్ రికార్డింగ్



ఓజిలి( ప్రశ్న న్యూస్) 20 మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కొందరు సిబ్బంది పనిభారంతో సతమతమవుతున్నారు. ఈ పథకంలోని సిబ్బంది కొందరు విధులలో భాగంగా తమకు సంబంధంలేని బాధ్యతలను నిర్వహిస్తూ భారం మోస్తున్నారు. పథకం నిర్వహణలో భాగంగా ఉన్నతాధికారులు నుంచి వీరి విధులు, బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు ఉన్నా మండల స్థాయిలో అదికారులు వారిపై భారం మోపుతున్నట్లు సిబ్బంది ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే ఈపథకంలో బేర్ ఫుట్ టెక్నిషియన్ (బీఎస్టి)ల ఉద్యోగ బాధ్యతలు ఉన్నాయి. జిల్లాలో 50 మందికి పైగా బీపీలు ఉన్నారు. వీరిని 10వ తరగతి అర్హత కింద 13,930 రూపాయల జీతంతో మండలాలలో బీఎల్టీలుగా ఉపాధి పదకంలోకి తీసుకున్నారు. బీఎప్ లు సాంకేతిక సహాయకు (టెక్నికల్ అసిస్టెంట్ల)లకు పదకంలో సహకరిస్తూ మండలంలో లబ్దిదారులకు సంబందించిన ప్రాధమిక సమాచారం సేకరించడంతోపాటు గ్రామ పంచాయతీ పరిధిలో వేతనదారుల సమీకరణ, గ్రూపులకు పనికి సంబందించిన కొలతలు, రేట్లు, సరాసరి వేతనము అందరికి పూరి స్తాయిలో పనిదినాలు కల్పించేలా కృషిచేయాల్సివుంది. అదే సమయంలో లబ్దిదారుల జాబ్కార్డులు అప్డేట్ చేయడం, పనుల వద్ద బోర్డులు ఏర్పాటుచేయడం, రిజిస్టర్లు, పనులకు సంబందించిన వర్క్ వైజ్ ఫైల్స్ ను ఎప్పటికప్పుడు అప్లేషన్ చేయడంలో సాంకేతిక సహాయకులకు సహకరించాల్సివుంది. '

### -ఎంబుక్ రికార్డింగ్ కూడా...

మండల స్థాయిలో అధికారులు బీఎపేలతో వారు చేయాల్సిన పనులతోపాటు ఆదనంగా ఎంబుక్ రికార్డింగ్ కూడా చేయిస్తున్నారు. సాంకేతిక సహాయకులు మాత్రమే ఎం-బుక్ రికార్డింగ్ చేయడానికి అర్హులు. పట్టభద్రులు (బీఎస్సీ-మాథ్స్), డిప్లొమా, ఐటిఐ సివిల్ వంటి విద్యార్హతలు ఉన్న వారిని సాంకేతిక సహాలయకులుగా 18 వేల రూపాయలనుంచి సీనియర్ సాంకేతిక సహాయకులకు 35 వేల రూపాయల వరకు జీతం ఇస్తూ ఉద్యోగంలోకి తీసుకున్నారు: అయితే మండలంలోని పలు గ్రామాలలో బీఎల్టీలను ఎంబుక్ రికార్డింగ్ చేయడానికి కిందిస్థాయిలో అధికారులు ఆదేశిస్తూ పనులను చేయించుకుంటున్నారు.. ఫలితంగా సామాజిక తనిఖీల నేపధ్యంలో ఎదురౌతున్న అవకతవకలలో వీరు బలైపోతున్నారు. ఉన్నతాధికారులు బీఎస్టిలతో ఎంబుక్ రికార్డింగ్ చేయించరాదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చివున్నారు అయితే కిం ఉస్థాయిలో అధికారులు వీరి ద్వారా ఎంబుక్ రికార్డింగ్ చేయిస్తుండటంతో సామాజిక తనిఖీలలో ఎక్కడైన అవకతవకలు చోటుచేసుకుంటే ఆ బాధ్యత పూర్తిగా వీరిపై పడుతోంది. దీంతో బీఎస్టి ల నుంచి రికవరీ చేసు న్నారు. ఈ క్రమంలో సంబంధంలేని బీపీలు వేలకువేలు రికవరీ కట్టలేక ఇబ్బందులు పడుతున్నామంటూ గోడ వెళ్ళ బోసుకుంటున్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### చిల్లమానుచేను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ .ఎస్ జ్యోతి ప్రసాద్



ఓజిలి (ప్రశ్న న్యూస్) 2024. 2025 విద్యా సంవత్సరానికి గాను. గురుకుల పాఠశాలలలో చేరెందుకు. విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని. ఓజిలి మండలం లోని చిల్లమానుచేను గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ .ఎస్ జ్యోతి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5,6,7, 8వ తరగతి, అలాగే ఇంటర్, డిగ్రీలో ప్రవేశాలకు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 25వ తేదీ ప్రవేశ పరీక్ష కోసం. రాత పరీక్షలు నిర్వహిస్తాంన్నారు. ఇందులో విద్యార్థులకు వచ్చిన మార్కులలో మెరిట్ ని ఆధారంగా చేసుకొని, సీట్లు భర్తీ చేస్తామన్నారు.

# తెలుగుదేశం ఏర్పాటు... నవ చరిత్రకు మలుపు

## - మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు - ఓజిలి ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓజిలి (ప్రశ్న న్యూస్) 1982 మార్చి 29న సమాజమే దేవాలయం- ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో నాలుగు దశాబ్దాల క్రితం నందమూరి తారక రామారావు అమృత హస్తాల మీదుగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ భారత రాజకీయాల్లో సంచలనం సృష్టించింది అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు అన్నారు.తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం పిలుపు మేరకు శుక్రవారం ఓజిలి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులుకార్యకర్తలందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ జెండాను అవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. అనంతరం కేక్కట్ చేసి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. నట సార్వభౌమ దివంగత ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం తెలుగుదేశంపార్టీ స్థాపించి 42సంత్సరాలు కావస్తుంది. ఈ సందర్భంగా..

తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు నడుమ ఘనంగా జరుపుకోవడం జరిగిందన్నారు. రాజకీయమంటే కేవలం ఒక వర్గం సొంతమని భావించే రోజుల్లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు చాటి చెప్పారన్నారు. .గ్రామపంచాయితీల ఏర్పాటుతో పాటుగా, ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చే విధంగా రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో తెలుగుదేశం బీదవాడి పార్టీగా అవతరించిందని విజయ్ కుమార్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, మాజీ మండల కన్వీనర్ ఎద్దుల ధనుంజయ రెడ్డి, బట్ల కనుపూరు.రవీంద్రారెడ్డి, తిరుపతి పార్లమెంటు ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాష, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు, కొండ్లపూడి సూరి రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కార్తీక్ రాజు ,వినోద్ కుమార్, పురుషోత్తం రాజు కమలాకర్, భాస్కర్ మల్లికార్జున రాజు, బెల్లం రాజేష్ కుమార్, బెల్లం వెంకటేశ్వర నాయుడు, బెల్లం ప్రభాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ జనాదరణతో టీడీపీకి భయం

- టీడీపీ హయాంలో దేశద్రోహం కేసులు
- మైనారిటీలకు బీజేపీ కంటే టీడీపీయే ప్రమాదకరం
- టీడీపీని ప్రజలు నమ్మరు వైసీపీ వెంటే మైనారిటీలు
- రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూమ్మొహిద్దీన్



గూడూరు (ప్రశ్న న్యూస్) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణతో టీడీపీకి భయం పట్టుకుందని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ అన్నారు. శుక్రవారం గూడూరులోని సనత్ నగర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ మైనారిటీ సోదరులు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ పాలనలో మైనారిటీల అభివృద్ధి జరిగిందని, మైనారిటీలకు పెద్ద పీట వేసింది టీడీపీయేనని అంటుంటే ప్రజలు ఆశ్చర్యపోతున్నారన్నారు. గతంలో బాబు మీటింగ్ లో ఇచ్చిన హామీల గురించి ఫ్ల కార్డులు ప్రదర్శించిన యువకుల పై దేశ ద్రోహం కేసు పెట్టింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. అధికార సమయం నాలుగు నెలల్లో పూర్తవుతుందనగా మైనారిటీ ఓట్ల కోసం మౌత్రి పదవి ఇచ్చిన విషయం కూడా ఈ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా మైనారిటీలు మరిచిపోలేదన్నారు. వైసీపీని ఓడించాలని టీడీపీ అధి నాయకులు బీజేపీతో పొత్తు పెట్టుకున్నారన్నారు. టీడీపీ అధికార దాహం ఏ విధంగా ఉందో తెలుస్తోందన్నారు. టీడీపీ - బీజేపీ పొత్తు కొన్ని షరతులపై కుదిరిందన్నారు. అందులో అధికారంలో టీడీపీ వస్తే ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్ తీసివేయాలని, సీఏఏను రాష్ట్రంలో అమలుకు సహకరించాలని బీజేపీ కోరితే వాటన్నింటినీ ఒప్పుకొని కేవలం అధికారం కోసం చంద్రబాబు ఆరాట పడుతుంటే ముస్లిం నాయకులు అయిన మీరు ముస్లిం సమాజానికి చేటు చేసే పార్టీలో ఉంటూ వైసీపీపై నిందలు మోపడం మంచిది కాదన్నారు. తిరుపతి పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజీజ్ ఖాన్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా రాణిస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసినా, ఎన్ని పార్టీలతో పొత్తులు పెట్టుకొని వచ్చినా ప్రజలు వైసీపీ వెంటే ఉన్నారన్నారు. మైనారిటీలు 90 శాతం వైసీపీ వెంటే ఉన్నారని, కేవలం వైసీపీ ప్రభుత్వంలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అనుభవిస్తూ హాయిగా ఉన్నారన్నారు. తిరిగి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వస్తేనే ఆంధ్ర ప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీల్లో ఉన్న మైనారిటీ సోదరులు వైసీపీలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మగ్దూమ్, అజీజ్ ఖాన్, అల్తాఫ్, జలీల్, బాబు, హాషీమ్, అన్వర్ భాయ్, అర్షాద్, రఫీ, కాలేష, పండు, సంధాని, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

### ఢిల్లీలో కాంగ్రెస్ కార్యాలయం ముందు

# మాదిగశక్తి బలప్రదర్శన



**పెద్దపల్లి** తెలంగాణా రాష్ట్రం లోని 80లక్షల మంది మాదిగల ఆత్మ గౌరవానికి సవాలుగా మారిన పెద్దపల్లి పార్లమెంటు సీటును గజ్జెల కాంతంకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మాదిగశక్తి ఆద్వర్యంలో ఢిల్లీలోని ఏఐసిసి కాంగ్రెస్కార్యాలయం ముందు మాదిగలు బలప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగశక్తి వ్యవస్థాపక అద్యక్షుడు బొంకూరి సురేందర్ మాట్లాడుతూ మాదిగ లను మోసం చేస్తున్న కాంగ్రెస్ నాయకులపైవివరించడం జరిగిందన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు కల్నల్ రోహిత్ చౌదరీని కలిసి రాష్ట్రంలో మాదిగ సామజికవర్గానికి రాజకీయంగా జరుగుతున్న అన్యాయంపై వివరించామన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ స్థానంలో మాదిగకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి ఎమ్మెల్యేలుగా అతని కుటుంబానికి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వడంజరిగిందని, వారి గెలుపుకు సైతం మాదిగలు తోడ్పడ్డారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికీ యావత్తు మాదిగలు అండగా నిలబడిన విషయాన్ని అధిష్టానం మరిచిపోయిందని ఆవేదనవ్యక్తం చేశారు. వెంటనే వంశీకృష్ణ పేరును మార్చి గజ్జెల కాంతానికి టికెట్ కేటాయించాలని కోరారు. ఈ ధర్నాలో మాదిగ జేఏసీ, మాదిగ రాజకీయ వేదిక, మాదిగ దండోరా సంఘాల నాయకులు కల్లేపల్లి రవి, సతీష్,కిషోర్, పర్వతాలు, చంద్రు, సందీప్, నర్సయ్య, పవణ్ కళ్యాణ్, మొగిలి, భూమయ్య, రాజేందర్, సుందర్, కాంతయ్య, రాజేశ్వరి, సుజాత సిరిసిల్ల నర్సయ్య, శారద, రెండువందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండలం నుంచి ప్రారంభమైన ప్రజా ఆశీర్వాద యాత్ర

**రంగారెడ్డి** శంషాబాద్ మండలంలో బీజేపీ ప్రజా ఆశీర్వాదం యాత్ర ప్రారంభం అయింది. యాత్రలో కామారెడ్డి ఎమ్మెల్యే కటికపల్లి వెంకటరమణారెడ్డి, కొండ విశ్వేశ్వేరెడ్డి, సంగితారెడ్డి తదితరులు పాల్గొన్నారు. శంషాబాద్ మండలంనర్కుడ శివారులోని సితారామస్వామి అలయంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధానమంత్రి మోడీ వేవ్ కొనసాగుతుందని వేవ్ ఎవరు ఆపలేరని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ప్రజల ఆశీర్వాదంతో నాలుగు లక్షల ఓట్ల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కి అభ్యర్థులు కరివయ్యారని అన్నారు. ఇతర పార్టీల నుండి అరువు తెచ్చుకుని నిలబెట్టుకుంటున్నారని ఎద్దేవ చేశారు. శంషాబాద్ మండలంలో జీవో 111 పై పోరాటం చేశాననిప్రజల్లో ఉంటూ ప్రజాసేవకు అంకితమయ్యాలని తెలిపారు. కామారెడ్డి శాసనసభ్యుడు వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అమ్మపల్లి సీతారామ స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ప్రజా ఆశీర్వాద యాత్ర కాస్త విజయోత్స యాత్రగా మారుతుందని అన్నారు. ఒక పార్టీలో పార్లమెంట్థానానికి ఐదు సంవత్సరాలు ఉండి మరో పార్టీ నుండి పోటీ చేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎప్పుడు అందుబాటులో ఉంటాడని తెలిపారు. ఎన్నికలు ఉన్న లేకపోయినా ప్రజల మధ్యఉండే గుణవంతుడని కొండ విశ్వేశ్వర్ రెడ్డి గురించి నేను కాదు చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు.

# పీజీ విద్యార్థుల ధర్నా

**సికింద్రాబాద్ :** పారడైస్ పీజీ కాలేజ్ వద్ద విద్యార్థులు ఆందోళ కు దిగారు. హాస్టల్లోని భోజనంలో బొద్దింకలు వచ్చాయంటూ ఆందోళనకు దిగారు ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలంటూ ధర్నా చేసారు.

# ఆధునిక చికిత్స పద్ధతులతో మెరుగైన చికిత్సలు

### - డాక్టర్ విజయ్ భాస్కర్

**హైదరాబాద్** నానాటికి అందుబాటులోకి వస్తున్న ఆధునిక చికిత్స పద్ధతులతో రోగులకు నాణ్యమైన చికిత్సలు అందించగలుగుతున్నట్లు క్యాన్సర్ వైద్య నిపుణులు విజయ్ భాస్కర్ అన్నారు. జూబ్లీహిల్స్ లోని దశపల్ల హోటల్లో ఇండోబ్రిటిష్ అడ్వాన్స్ పెయిన్ క్లినిక్ ఆధ్వర్యంలో క్యాన్సర్ రోగుల్లో నొప్పి నివారణ - అధునాతన పరిశోధనలు అనే అంశంపై ప్రత్యేక సెమినార్లు నిర్వహించారు. నగరంలోని పలువురు క్యాన్సర్ నిపుణులు ఈ కార్యక్రమానికిహాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడి వివిధ రకాల చికిత్సలు పొందుతున్న రోగులు తీవ్రమైన నొప్పితో విలవిలాడుతుంటారని అన్నారు. ముఖ్యంగా రేడియేషన్ వంటిచికిత్సలు తీసుకుంటున్న వారిలో క్లిష్టమైన నొప్పులు వారిని మానసిక ఒత్తిడికి గురి చేస్తుంటాయని అన్నారు. ఇతర వైద్య చికిత్సలో లాగానే నొప్పులతో బాధపడుతున్న వారికి నాణ్యమైన చికిత్సలు అందుబాటులోఉన్నాయని చెప్పారు. మందులతో పాటు వివిధ రకాల తెరఫీల తో రోగికి నొప్పిలేని జీవితాన్ని అందించవచ్చునని అన్నారు. జీవిత చరమాంకంలో హాయిగా జీవించేందుకు తాము చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

# మేయర్, డిప్యూటీమేయర్లపై ఎన్నికల కోడ్ పిర్యాదు



**మేడ్చల్** మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో జి.ప్రభాకర్ ఎంసిసీ టీం వన్ అధికారి ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డి శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా మరియుకార్పొరేటర్స్ వార్డ్ నెంబర్ 9 ,22 ,21 ,4 అండ్ 6 వార్డుల యొక్క కార్పొరేటర్ల పైన ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ బుధవారం రోజున ఆసరా పెన్షన్ పంపిణీ, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినారు అనిఫిర్యాదు రాగా వారిపై జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు.

# చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం

### తెదేపా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు

ఓజిలి( ప్రశ్న న్యూస్) టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దామని ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ తెదేపా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట పర్యటనకు వస్తున్నారని ఆ పర్యటనను విజయవంతం చేయాలని వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగు తమ్ముళ్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఓజిలి మండలం తెలుగుదేశం పార్టీ తరఫున మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు చంద్రబాబుకు భారీ ఎత్తున స్వాగతం పలుకనున్నట్లు చెప్పారు. ఈ స్వాగత కార్యక్రమానికి మండలం నుంచి తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు దాదాపు 4000 వేలు మంది సభలో పాల్గొన్నట్లు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అందరూ సమన్వయంతో పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవచ్చే ఎన్నికలలో టీడీపీని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామని అన్నారు.రాబోవు ఎన్ని కల్లో చంద్రబాబు నాయుడు గెలుపొం దాలని, తెలుగుదేశం జెండా ప్రతి ఇంటిపై రెపరెపలాడాలని తెలియజేశారు. చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్ను గాడిలో పెట్టే సత్తా టీడీపీకే ఉందన్నారు. చంద్రన్న గెలుపునకు మనమందరం ఐక్యమత్యంతో పని చేసి గెలిపించుకుందామని ఎన్నికల్లో నాయకులు,కార్యకర్తలు, భూత్ కమిటీ సభ్యులు, యూనిట్ ఇన్చార్జులు ,అప్రమత్తంగా ఉండి పార్టీ విజయానికి శ్రమించాలని సూచించారు. ప్రతి నాయకుడు కార్యకర్త సైనికుల పనిచేసి తేదేపా అఖండ విజయం సాధించే పెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీలో చిన్న చిన్న అవగాహన లోపాలు ఉంటే సర్దుకుని సమస్యను పరిష్కరించుకొని ఒక కుటుంబంలో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.వైసీపీ ఎత్తులు, కుట్రలను ఎప్పటికప్పుడు అ ప్రమత్తంగా ఉండి తిప్పికొట్టాలని అ న్నారు. పార్టీ గెలుపు కోసం కొత్తవారిని పాతవారిని ,అందరిని కలుపుకొని ఆ సులూరుపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన కోరారు.పార్టీలో చేరే వారికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు స్వాగతం పలుకుతుందని ఆయన తెలిపారు.

# టీడీపీకి రాజీనామాలు

**కోనసీమ** రాజోలులో ఉమ్మడి కూటమి కి ఊహించని షాక్ తగిలింది. టీడీపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. సఖినేటిపల్లి మం.సఖినేటిపల్లి పాలెం తెదేపా మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరిపల్లి సత్యనారాయణ ఆద్వర్యంలో వంద మంది బీసీ కుటుంబాలు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. వారికి మాజీమంత్రి, రాజోలు వైకాపా అసెంబ్లీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగాఆహ్వానించారు. సీఎం జగన్ చేపట్టిన సంక్షేమాభివృద్ధికి, గతంలో తాను రాజోలులో చేసిన అభివృద్ధికి ఆకర్షితులై పార్టీ లో చేరడం సంతోషంగా ఉందని గొల్లపల్లి అన్నారు.

# టీడీపీ కార్యకర్త కుటుంబానికి నారా భువనేశ్వరి పరామర్శ



**మచిలీపట్నం** మచిలీపట్నం నియోజకవర్గం, మచిలీపట్నం పట్టణం, 23వ వార్డులో పార్టీ కార్యకర్త మట్టా సోమయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పమార్శించారు. సోమయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో 29-10-2023న సోమయ్య(63) మృతి చెందాడు. సోమయ్య కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించి, ఓదార్చారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**కొత్తపేట** పేదల కోసం అనేక పథకాలు, మౌలిక సదుపాయాలు తీసుకువచ్చి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మహనీయుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడురెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. టీడీపీ అభ్యర్థి బండారు సత్యానందరావు మాట్లాడుతూ ఆనాడు పేదలు పడుతున్న కష్టం చూసి,తెలుగువారి ఆత్మగౌరవం కోసం పార్టీని అన్న ఎన్టీఆర్ స్థాపించారని, సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళ అన్న నినాదంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీయని, పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమజిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అధ్వర్యంలో 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొత్తపేటలోని ఆమె స్వగృహంనందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును సీఎం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఇరువురు పేర్కొన్నారు.

## చర్చనీయాంశం అయిన

# పోలీసు అధికారుల అరెస్టు

**హైదరాబాద్** టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, టాస్క్?ఫ్ఫర్స్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లు ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరుక్కోవడం ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశం అవుతోంది. అయితే వారి బారిన పడి ఇప్పటికే జైలుపాలైన, వారితో వేధింపులకు గురైన కొందరు అమాయకులు వారికి తగిన శాస్త్రి జరిగిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పుడు వారు కూడా నిందితులుగా జైలుకు వస్తున్నారనే సమాచారం తెలియడంతోసంతోషిస్తున్నారని తెలుస్తోంది. వారి బారిన పడి అరెస్టు అయిన చాలా మంది బాధితులు చంచల్గూడ జైలులో ఉండడంతో ఇద్దరు అధికారులు ర్యాంగింగ్ను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా గంజాయి,హవాలా, చోరీ కేసులలో అరెస్టు వారి నుంచి టాస్కోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ గట్టు మల్లుకు తీవ్ర స్థాయిలో ర్యాగింగ్ ఉంటుందనే టాక్ చంచల్గూడ జైలులో వనిపిస్తోంది.

# పసుపు మయమయిన బనగానపల్లె

**నంద్యాల** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం యాత్ర లో భాగంగా నంద్యాల జిల్లా, బనగానపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కొద్దిసేపటి క్రితమే ఆయన బనగానపల్లెకు చేరుకున్నారు. హెలిపాడ్ వద్ద చంద్రబాబుకు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి, నాయకులు ఘన స్వాగతం పలికారు. ముందు బనగానపల్లెలో చంద్రబాబు రోడ్ షో జరుగుతుంది. అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగిస్తారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు సభకు జిల్లా నేతలు అన్నీ ఏర్పాట్లు చేశారు. బనగానపల్లె మొత్తం పసుపు మయమైంది.

# టీడీపీ కార్యాలయంపై ప్రభాకర్ చౌదరీ వర్గీయుల దాడి

**అనంతపురం** తెలుగు దేశం పార్టీ అభ్యర్థుల తుది జాబితాను ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. మొత్తం 144 అసెంబ్లీ, 17 పార్లమెంట్ స్థానాలకు 4 దశల్లో అభ్యర్థుల్ని ప్రకటించారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థిగా దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్‌ను ప్రకటించడంతో ప్రభాకర్ చౌదరి వర్గీయులు ఆందోళనకు దిగారు.అనంతపురం అర్బన్ టికెట్ ఆశించి ప్రభాకర్ చౌదరి భంగపడటంతో ఆయన మద్దతుదారులు నిరసన చేపట్టారు. ఫ్లెక్సీలు, పాంప్లెట్లు తగలబెట్టారు. అనంతపురం నగరంలోని టీడీపీ పార్టీ కార్యాలయంపై దాడికి పాల్పడ్డారు.

కార్యాలయం అద్దాలు పగులగొట్టి.. ఫర్నీచర్ కంప్యూటర్లను ధ్వంసం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారికి టికెట్ ఇవ్వకుండా, డబ్బులు అమ్ముకున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు డౌన్ డౌన్, లోకేష్ డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. ప్రభాకర్ చౌదరి వర్గీయుల ఆందోళనతో అనంతపురంలో టెన్షన్ వాతావరణం నెలకొంది.

# అగ్ని ప్రమాదంలో ఐదు వాణిజ్య సముదాయలు దగ్ధం

**వరంగల్** వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్‌లోని జకోటియం మాల్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో అయిదు వాణిజ్య సముదాయాలు దగ్ధమైనట్లు అధికారులు వెల్లడించారు. మరోవైపు రంగారెడ్డి శంషాబాద్ సమీపంలో పాత ఇనుప సామాన్ల గోదాంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

గత రాత్రి వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్‌లోని జకోటియం మాల్‌లో ఘోర అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదవశాత్తు చెలరేగిన మంటల్లో ఐదు వాణిజ్య సముదాయాలు దగ్ధమైనట్లు అధికారులు వెల్లడించారు. రాత్రి 2 గంటల సమయంలో మంటలు ఆర్పివేసినట్లు అధికారులు చెప్పినా మరోసారి తెల్లవారుజామున ఎగిసిపడ్డాయని వెల్లడించారు.సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలు పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చామని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఆ ప్రమాదంలో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంతో పాటు కంది చిట్‌ఫండ్ కార్యాలయం, వద్దిరాజు కన్వెన్షన్ హాల్ అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోయినా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందని అగ్నిమాపకశాఖ అధికారులు వెల్లడించారు.

# పోలీసుల కస్టడీకి పోలీసు అధికారులు

**హైదరాబాద్** చంచల్ గూడ జైలులో రిమాండ్ లోఉన్న అడిషనల్ ఎస్పీ భుజంగరావు, డిఎస్పీ తిరుపతన్న లను పంజాగుట్ట పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. నాంపల్లి కోర్టు ఐదు రోజులకు అనుమతించిన విషయం తెలిసిందే

దింతో వీరిని నేటి నుంచి మంగళవారం వరకు పంజాగుట్ట పోలీసులు విచారించనున్నారు. ప్రణీత్ రావు మరోసారి కస్టడీకి పోలీసులు వేసిన పిటిషన్ ను కోర్టు తిరస్కరించింది. తరువాత ఉస్మానియాలో వైద్య పరీక్షల అనంతరం బంజారాహిల్స్ తీసుకువచ్చారు. ఇప్పటికే భుజంగరావు తిరుపతన్నకు సంబంధించిన ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించినట్లు సమాచారం. కేసులో భుజంగరావు, తిరుపతి అన్న స్టేట్మెంట్ కీలకంగా ఉండనుంది వీరి ఇచ్చే సమాచారంతో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం వుంది..

# స్క్రాప్ గొడౌన్‌లో అగ్ని ప్రమాదం

**రంగారెడ్డి** ఎండలు తీవ్రం కవ్వడంతో భాబానుడు ఉగ్రరూపం దాల్చి మండిపోతున్న డు. నిన్న కాటేదాన్ పాయల్ పూడ్ , నేడు స్క్రాప్ గోదాం లో మంటల చేలరేగాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాల్లగూడ రోడ్డులో ఉన్న కేజీఎన్ స్క్రాప్ గోదాం లో అగ్నిప్రమాదం జరిగింది. ఇళ్ల మద్యనే ఉండటంతో బారిగ దట్టమైన పొగ రావడంతో జనాలు ఇల్లలో నుంచి పరుగులు తిసానే. పక్కనే సిలిండర్ గోదాం ప్రమాదం గామారింది. అగ్నిమాక సిబ్బందికి సమాచారం అందించిన స్థానికులు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పేందుకు రంగంలోకి దిగారు. ఇలాంటి అక్రమ గోదాములను ఇల్ల మధ్య ఉండకుండా చూడాల్సిన అధికారులు మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం పొట్టివాడైనా గట్టివాడు

**తుమ్మల** హైదరాబాద్ మల్కాజ్గిరి పార్లమెంట్ కూకట్పల్లి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ హస్తగతం అయినందున, కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టేందుకు ఇక్కడ ఓడిపోయిన పార్టీ, ఇక్క గెలవలనుకుంటున్న పార్టీలు మన పై కక్ష్య కట్టి ఉన్నాయి. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలకు తెలిసిపోయింది. ఈ రోజు బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరికే పరిస్థితి లేదు.

ఈ రాష్ట్రాన్ని దోచుకొని, రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన బిఆర్ఎస్ పార్టీ బిజెపితో కలిసి పార్లమెంట్ ఎన్నికలలో గెలిచి, మనల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తుంది. మన ముఖ్యమంత్రి పొట్టివాడైన గట్టివాడు., హైకమాండ్ ఆశీస్సులతో 100 రోజుల్లోనే సంక్షేమ పథకాలను పూర్తి చేసేందుకు ప్రయత్నం చేసాము. అప్పుల పాలైనటువంటి ప్రభుత్వాన్ని ఈనాడు గాడిన పెట్టి ముందుకు వెళ్ళటానికి ప్రయత్నిస్తున్నాము. రానున్న ఎన్నికల్లో 15 యంపి సీట్లు గెలిపిస్తే ఈ రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలబెట్టే బాధ్యత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు.

# జిల్లాలో "స్వీప్' కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా

**ఏలూరు :** జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పరిశీలించారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్ల పరిశీలనకు శుక్రవారం జిల్లాకు విచ్చేసిన సీఈఓ ఏలూరు కలెక్టరేట్ లో జిల్లాలో ఓటుహక్కుపై ఓటర్ల అవగాహన కోసం నిర్వహించిన కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటర్లను చైతన్య పరిచేందుకు 'స్వీప్ ' కార్యక్రమాలను మరింత ముమ్మరం చేయాలనీ ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్వీప్ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వివరిస్తూ జిల్లాలో పోలింగ్ శాతం పెంచే విధంగా, ఏథికల్ ఓటింగ్ జరపాలని 40 రోజులుగా 1756 కార్యక్రమాలు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఎన్నికల అధికారి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే అనేక వర్గాల వారిని సమావేశ పర్చి అవగాహన సదస్సులు, మానవహారాలు, ర్యాలీలు, ముఖాముఖీ కార్యక్రమాలు నిర్వహించామని ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారి మరియు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. 'అమ్మ పిలుస్తుంది' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా దూరప్రాంతంలో ఉన్న ఓటర్లకు జిల్లా యంత్రంగం నుంచి ఆహ్వాన పత్రిక పంపి పోలింగ్ రోజు ఓటర్లను పిలిపించి వోటింగులో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ చెప్పడంతో స్పందించిన రాష్ట్ర ఎన్నికల అధికారి ఆహ్వాన పత్రికతో పాటు ఓటర్ల స్లిప్స్ కూడా పంపించమని సూచించారు. జిల్లాలో జరుగుతున్న స్వీప్ కార్యక్రమాలపై , పోలింగ్ శాతం పెంచడానికి చేస్తున్న స్వీప్ నోడల్ ఆఫీసర్, డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ ని ముకేశ్ కుమార్ మీనా కీప్ ఇట్ అప్ అని ప్రత్యేకంగా అభినందించారు. వీరి వెంట వీరి వెంట జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి, ఐ టి డి ఏ పీఓ ఎం. సూర్యతేజ, అసిస్టెంట్ కలెక్టర్ టి. శ్రీపూజ, డిఆర్ఓ డి. పుష్పమణి, ఆర్డీఓ ఎన్ . ఎస్.కె. ఖాజావలి, వై. భవాని శంకరి ,కె. అద్దయ్య, ఎస్డీసీ ఎం. ముక్కంటి, కె. భాస్కర్, కలెక్టరేట్ ఏ వో కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# భారాసను కుటుంబమే నడిపిస్తుందనే భావన ప్రజల్లో ఉంది

**హైదరాబాద్** ఏం చేసినా క్యాడర్ ను దూరం చేసుకోకూడదని భారాస నేత కె కేశవరావుఅన్నారు. భారాస, కేసీఆర్ ఇచ్చిన గౌరవం మరిచిపోలేను కొన్ని సరిచేసుకోవాల్సినవి భారాస సరిచేసుకోలేదు ఘర్ వాపస్ కావాలని నేను నిర్ణయించాను ప్రసంగాలు సౌమ్యంగా చేసుకుంటే బాగుండేది తెలంగాణ గురించి తెరాసకు ముందే కాంగ్రెస్ ఆలోచించిందని అన్నారు.

# సాగు నీరు అందక రైతుల అందోళన

**పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో పెద్ద చెరువు కింద పారకం ఉన్న రైతుల పొలాలకు నీరు అందక భగీరథ ప్రయత్నం మొదలుపెట్టారు. తమ పంటలు ఎండిపోతున్న ఏ ఒక్క అధికారి గాని పట్టించుకోవడంలేదని, చెరువులో నీరు అడుగంటి పోవడంతో పైన ఉన్న తూము ద్వారా నీరు విడుదల కాకపోవడంతో తమ పంట పొలాలను కాపాడుకునేందుకు రెండు మోటార్లను ఏర్పాటు చేసి సుమారు 200 మీటర్లు పైకి నీటిని కాలువలోకి పంపిస్తున్నారు. ఇలాగైనా కనీసం రెండు మూడు ఎకరాల పంటను కాపాడుకోవచ్చునని రైతుల ఆశ. 24 గంటల పాటు కాలువ వెంబడి అహర్నిశలు కృషి చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. సుమారు పది ఎకరాల్లో పంట ఎండిపోయే పరిస్థితికి వచ్చిందని, నేల పూర్తిగా నెరలు బారిందని, తమ రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు అన్నదాతలు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... గతంలో తాము చిన్నగా ఉన్నప్పుడు ఇలాంటి నీటి కరువు వచ్చిందని మళ్లీ ఈ సంవత్సరమే నీటి కరువును చూడటం జరుగుతుందని, నీరు తమ పొలాలకు పారించుకోవడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నామని, నలుగురు ఐదుగురు కూలీలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పిల్ల కాలువ ద్వారా నీటిని పారించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో నాయకులు తమ గ్రామానికి విచ్చేసి ఏవేవో హామీలు ఇస్తా రని, కానీ రైతుల పరిస్థితి పట్టించుకున్న పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికైనా రైతులను ఆదుకోవలని కోరుతున్నారు. ఎస్సారె-స్పీ కెనాల్ ద్వారా పెద్ద చెరువును నింపి తమను ఆదుకోవాలని ఎస్ ఆర్ ఎస్ పి అధికారులను ప్రజా ప్రతినిధులను కోరుతున్నామని అన్నారు.

# ఖాళీ అవుతున్న అదిలాబాద్ భారాస

**అదిలాబాద్** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ దాదాపు ఖాళీ అవుతున్నట్లు సమాచారం అందుతుంది. ఇప్పటికే మాజీ బిఆర్ఎస్ ఎంపీ అయిన జి. నాగేష్ బీజేపీ పార్టీలో చేరి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఇక కాంగ్రెస్ ఆకర్షణలో భాగంగా మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ముధోల్ మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి ఈపాటికి కాంగ్రెస్ చేరినారు.

మంచిర్యాల్ మాజీ ఎమ్మెల్యే అరవింద్ కూడా కాంగ్రెస్స్ లో చేరడానికి రెడీ ఉన్నట్లు సమాచారం.ఉమ్మడి అదిలాబాదులో టిఆర్ఎస్ పార్టీ నుంచి ఉన్న ఏకైక మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఈనెల 30వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమైతున్నట్లు తెలుస్తుంది. దీంతో దాదాపు టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతున్నట్లు భావించవచ్చు. టిఆర్ఎస్ పార్టీకి అదిలాబాద్ జిల్లా ఒకప్పుడు కంచుకోట కానీ ఇప్పుడు బీటలు వాడడంతోటిఆర్ఎస్ పార్టీ పోటీలో లేనట్టు తెలుస్తుంది.

# అశ్వరావుపేటలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన వ్యవస్థాపక వేడుకల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి కట్రం స్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నుముక అని అన్నారు.ప్రపంచంలో తెలుగుదేశం పార్టీ అంటే తెలియని తెలుగువాళ్లు లేరని అన్నారు.తెలంగాణ ప్రజల్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి తెలంగాణ ప్రజలకు రెండోసారి స్వాతంత్రాన్ని అందించిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఆయన సేవలను కొనియాడారు.అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో జయహో ఎన్టీఆర్ అని నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర, అధ్యక్షులు నార్లపాటి శ్రీను,తెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# బూటకపు ఎదురు కాల్పులు

## - ఖండించిన మావోయిస్టులు

**బీజాపూర్** ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్లోని చిప్పూర్భట్టిలో జరిగిన ఎన్కౌంటర్ బూటకమని నక్సలైట్లు పేర్కొన్నారు. ఎన్కౌంటర్కు నిరసనగా ఏప్రిల్ 3న సుక్మా-బీజాపూర్ జిల్లాలో బంద్కు పిలుపునిచ్చారు.

ఇద్దరు పార్టీ కార్యకర్తలతో సహా ఆరుగురిని నిరాయుధంగా కాల్చిచంపడం జరిగిందని సౌత్ బస్తర్ డివిజన్ కమిటీ కార్యదర్శి గంగ ఒక ప్రకటన విడుదల చేశారు. జాగరగుండ ఏరియా కమిటీ సీఎంఎం అధ్యక్షుడు గంగి, పీఎల్ 9 పార్టీ సభ్యుడు నగేష్లు చీపుర్భట్టి గ్రామస్తుల సమావేశం నిర్వహించేందుకు వెళ్లారని నిద్రిస్తున్న కార్మికుడిని నిరాయుధంగా పట్టుకుని తెల్లవారుజామున 4 గంటలకు కాల్చిచంపారని పొలాల్లో మహువా మరియు పశువులను మేపుతున్న నలుగురు గ్రామస్తులు కూడా ఎన్కౌంటర్లో కాల్చి చంపారని ఆరోపించారు.

# వైరాలో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్ధనలు

**ఖమ్మం** ఖమ్మం జిల్లా వైరా గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవులు శిలువ ఘట్టాలను ప్రదర్శన నిర్వహించి చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవాళి చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తంగా తన ప్రాణాలను సిలువపై పణంగా పెట్టాడని క్రైస్తవుల నమ్మిక. జీసస్ ను సిలువపై వేలాడదీసిన రోజు శుక్రవారం కావడంతో గాడ్స్ ఫ్రైడేగా జరుపుకుంటుండగా.. ఆ పదం నుంచే గుడ్ ఫ్రైడే వచ్చిందని చెబుతారు. కొందరు ఈ రోజును బ్లాక్ ఫ్రైడేగా కూడా పిలుచుకుంటారు. శత్రువులను కూడా ప్రేమతో క్షమించాలని బోధించిన మహా నీయుడిగా, ప్రేమమూర్తిగా, లోక రక్షకుడిగా క్రైస్తవు లు యేసును ప్రార్థిస్తారు. ఈ రోజు ఉపవాసం ఉండి ఏసుక్రీస్తును తలుచుకుంటూ చర్చిల్లో ప్రార్థన చేయడంతో పాటు చర్చిల్లో 33 సార్లు గంట మోగిస్తారు. అలాగే, పాపాల నుంచి క్షమాపణ కోరుతూ ప్రాయశ్చిత్తంగా నలభై రోజులపాటు ఉపవాస దీక్ష చేసిన క్రైస్తవులు శుక్రవారం తమ దీక్షను ముగిస్తారు. ఏసుక్రీస్తు మరణంపై క్రైస్తవులు ప్రత్యేకంగా ఏసు వేషధారణ, సిలువ వేసిన తీరును ప్రతిబింబించేలా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించి ఆర్సీఎం, సీఎస్ఐఐ, గుడ్ షఫర్డ్ తదితర చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు

# అప్పు బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు

**అదిలాబాద్** ఆదిలాబాద్ జిల్లా నేరేడిగొండ మండలం రాజుల తాండ గ్రామానికి చెందిన మాలి నూర్ సింగ్ (55) అనే వ్యక్తి అప్పుల వల్లు ఒత్తిడి చేయడంతో తన చేనులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.

ఆత్మహత్య చేసుకోవడానికి ఒత్తిడి తెచ్చిన వారందరి పైన చట్టరితే చర్య తీసుకోవాలని బోథ్ తాలూకా హాస్పిటల్ ముందు రోడ్డుపై శవాన్ని పెట్టి కుటుంబ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఒత్తిడి తెచ్చిన వారందరినీ శిక్షించాలని మాకు న్యాయం చేయాలని ధర్నాకు దిగారు.

# భూ కబ్జాలపై ఉక్కు పాదం

## - ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్** బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రభుత్వ భూములు అన్యక్రాంతమయ్యాయి. సర్వే నంబర్ 256కి చెందిన ప్రభుత్వ భూమిలో డీమార్ట్ పనులు జరిగాయని ఇదివరకే పూర్తి ఆధారాలతో కలెక్టర్కు సమర్పించిన ఇప్పటివరకు దానిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.ప్రభుత్వ భూమిలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే బిజెపి ఆధ్వర్యంలో వాటిని బుల్డోజర్ పెట్టి కూల్చేస్తాం.

గాజులపేట శివారులో గల దేవదాయ శాఖకి సంబంధించిన భూమిలో ఒక వర్గానికి చెందిన వారు వెంచర్లు చేసి ప్లాట్ల దందా చేస్తే వాటిపై చర్యలు తీసుకోమని అధికారులకు కోరితే దానిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు.భూ కబ్జాదారులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కాషాయ కండువాలు వేసుకొని వాటికి ఫెన్సింగ్ వేస్తాం. అప్పటి నిర్మల్ జిల్లా కలెక్టర్ ముషరఫ్ అలీ ఫారుకి, జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు హయాంలో నిర్మల్ లో అనేక ప్రభుత్వ భూములు అన్యక్రాంతమయ్యాయి. మేడ్చల్ నియోజకవర్గంలో ఒక ట్రైబల్ మహిళపై జరిగిన అరాచకాలపై పరామర్శించడానికి వెళ్లిన బండి సంజయ్ తో పాటు పలువురిపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని అన్నారు.

# మోడీ నాయకత్వంలో దేశం సురక్షితం

## - బీజేపీ అభ్యర్ధి గోడెం నగేష్

**అదిలాబాద్** అదిలాబాద్ జిల్లా బోథ్ మండలం సోనాల గ్రామంలో అదిలాబాద్ జిల్లా బిజెపి పార్లమెంటు అభ్యర్థి గోడెం.నగేష్ ,బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు. భారతీయ జనతా పార్టీ నాయకత్వం మొదలుగా నన్ను అదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించి నటువంటి సందర్భంలో ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మోడీ నాయకత్వంలో ఈ దేశం సురక్షితంగా పటిష్టంగా ఉంటుంది అని ప్రతి ఒక్క వ్యక్తి కూడా ఈ రోజు నమ్ముతావున్నారు 75 సంవత్సరాలు జరిగినాటువంటి కార్యక్రమాలు ఈరోజు దేశంలో జరిగినయి ఈ రోజు రామ్ మందిరాన్ని ఒకసారి ఉదాహరణ తీసుకోండి 500 సంవత్సరాలు నుంచి మందిరం లేనటువంటి దాన్ని నిర్మాణం చేసుకోవడం కాకుండా ఈ దేశ ప్రజానీకాన్ని కూడా భాగస్వాములు చేసినటువంటి సందర్భం ఉందని ఈరోజు మోడీ గారే కావాలి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే ఇక్కడ రావాలని దాంట్లో భాగంగానే అదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజ లందరూ కూడా మోడీ గారి నాయకత్వం మా ప్రతినిధిగా మేము భారతీయ జనతా పార్టీ అభ్యర్థీ ఐనటువంటి గొడ్డం నగేష్ గారిని కమలం పువ్వుకి ఓట్లు వేసి గెలిపిస్తామని అంట ఉన్నారని తెలిపారు. కార్యకర్తలను ఉద్దేశించి అభ్యర్థి గోడాన్ నగేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త కూడా తమ తమ బూతులలో క్షుణ్ణంగా ప్రతి ప్రచారం చేయాలని తెలిపారు ఈరోజు కార్యకర్త ఒక సైనికుడే కాకుండా మన దేశం మోడీ గారి నాయకత్వం మూడోసారి ముచ్చటగా రావాలన్నా ప్రతి ఒక్కరం ముందుండి బిజెపి పార్టీని ,పార్లమెంట్ అభ్యర్థి ప్రతినిధిగా నన్ను గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

# లోక్ సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్‌లోకి పెరిగిన వలసల జోరు

## - బిఆర్ఎస్ సీనియర్ నేత కడియం శ్రీహరి ఇంటికి కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్ :** లోక్ సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ లోకి వలసల జోరు పెరిగింది. కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రకటించిన బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కేశవరావు శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. త్వరలో పార్టీలో చేరతానని కేకే చెప్పినట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. కేక కుమార్తె, హైదరాబాద్ నగర మేయర్ విజయలక్ష్మి కూడా తండ్రితోపాటే కాంగ్రెస్ లో చేరబోతున్నారు.ఇదిలాఉండగా బిఆర్ఎస్ సీనియర్ నేత కడియం శ్రీహరి ఇంటికి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీ బయల్దేరారు. ఆమెతోపాటు మరో ముగ్గురు ఏఐసిసి నేతలు కూడా ఉన్నారు. వరంగల్ నుంచి బిఆర్ఎస్ టికెట్ పై పోటీ చేసేందుకు కడియం కావ్య విముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో, తండ్రీకూతుళ్లయిన కడియం శ్రీహరి, కావ్యలను పార్టీలోకి ఆహ్వానించేందుకు దీపాదాస్ మున్షీ వారితో భేటీ కానున్నారు.

# మోదీ-బిల్‌గేట్స్ చాయ్ పే చర్చా

అనే విషయాలను కూడా నరేంద్ర మోదీ ప్రస్తావించారు. మరోవైపు డీప్‌ఫేక్ వీడియోల కోసం ఏఐని దుర్వినియోగం చేయడం పట్ల ప్రధాని మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.
దేశంలో రోజురోజుకూ డీప్ ఫేక్ వీడియోల కారణంగా ఎదురవుతున్న సమస్యలు, ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు ఇప్పటికే చర్యలను ప్రారంభించినట్లు మోదీ తెలిపారు. సరైన ట్రైనింగ్ లేకపోతే ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం అయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని మోదీ వ్యక్తం చేశారు. ఎవరూ తప్పుదోవ పట్టకుండా ఉండటానికి మనం ఏఐ కంటెంట్‌ను వాటర్‌మార్కింగ్ చేస్తూ ఉపయోగించాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా హితవు పలికారు. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించవచ్చని డీప్‌ఫేక్‌తో తన వాయిస్‌ను కూడా ఇమిటేట్ చేసినట్లు తెలిపారు. ఏఐ వినియోగించడంలో ప్రస్తుతం మనం ప్రారంభదశలోనే ఉన్నామని బిల్‌గేట్స్ చెప్పారు. మనం కష్టం అనుకున్న పనులను ఏఐ సులువుగా చేస్తుందని సులువు అనుకున్న వాటిలో విఫలం అవుతోందని పేర్కొన్నారు. ఏఐ అనేది చాలా పెద్ద అవకాశమని అదే సమయంలో దానితో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని అన్నారు.బిల్‌గేట్స్‌తో జరిగిన భేటీలో ఇండియన్ ఎకానమీ గురించి మోదీ ప్రస్తావించారు. భారత ఆర్థిక వ్యవస్థ నిరంతరం అభివృద్ధి చెందుతోందని దేశం మొత్తం డిజిటల్ విప్లవాన్ని అవలంభిస్తోందని మోదీ తెలిపారు. భారత్‌లో కరోనా కాలంలో ప్రజలు కోవిన్ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో వ్యాక్సినేషన్ కోసం బుక్ చేసుకోవడం, అపాయింట్‌మెంట్ తీసుకున్నారని బిల్‌గేట్స్‌కు వివరించారు. దీంతో కరోనా సమయంలో డిజిటల్ రంగం ప్రజల పనిని చాలా సులభం చేసిందని వెల్లడించారు. ఇక భారత ఆరోగ్య రంగం గురించి వెల్లడించిన ప్రధాని దేశంలోని అనేక గ్రామాల్లో 2 లక్షల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నిర్మించినట్లు చెప్పారు. ఈ ఆరోగ్య కేంద్రాలను అత్యాధునిక టెక్నాలజీతో హాస్పిటల్స్‌తో అనుసంధానం చేశామన్నారు. వీటిని ఆధునికంగా, శాస్త్రీయంగా మార్చేందుకు డ్రోన్ దీదీ పథకాన్ని కూడా ప్రారంభించామని స్పష్టం చేశారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా గ్రామాలకు మౌలిక సదుపాయాలను తీసుకువెళ్లామని.. దేశంలోని మహిళలు కొత్త టెక్నాలజీని వేగంగా స్వీకరించారని ప్రధాని మోదీ చెప్పారు.

# జనసేనాని ప్రచారం

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ఇదివరకే వైసీపీ అధినేత, ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్చి 27న మేమంతా సిద్ధమంటూ బస్ యాత్రను మొదలుపెట్టారు. అదే రోజు టీడీపీ అధినేత చంద్రబాబు కూటమి తరఫున ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తొలి విడత ఎన్నికల ప్రచారానికి షెడ్యూల్ ఖరారైంది. మార్చి 30 నుంచి ఏప్రిల్ 12 వరకు పవన్ ప్రచార షెడ్యూల్ ఖరారైంది. పిఠాపురం కేంద్రంగానే ఏపీ వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి పవన్ వెళ్లనున్నారు. జనసేనాని ప్రచారం మూడు విడతలుగా ఉండనుండగా.. ప్రతి విడతలోనూ జనసేన అభ్యర్థులు పోటీ చేయబోయే నియోజకవర్గాలు కవర్ అయ్యేలా షెడ్యూల్ రూపొందించారు.జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచే పోటీ చేస్తున్నారని తెలిసిందే. సొంత నియోజకవర్గం పిఠాపురంలో మార్చి 30 (శనివారం) నుంచి ఏప్రిల్ 2 వరకు పవన్ ప్రచారం చేయనున్నారు. శనివారం పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు రామాలయం వద్ద పవన్ కళ్యాణ్ వారాహి విజయ భేరి బహిరంగ సభకు కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని జనసేన ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు కోరారు. వారాహి వాహనం నుంచి పిఠాపురం కేంద్రంగానే పవన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేయడానికి జనసేన నేతలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.తొలి విడత ఎన్నికల ప్రచారంలో భాగంగా పవన్ పిఠాపురంలో 5 రోజులు పర్యటించనున్నారు. మార్చి 30 నుంచి ఏప్రిల్ 2 వరకు సొంత నియోజకవర్గంలో పవన్ ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నారు. ఏప్రిల్ 3న జనసేన కీలక నేత నాదెండ్ల మనోహర్ పోటీ చేస్తున్న తెనాలిలో పవన్ ప్రచారం చేస్తారు. తొలి విడతలోనే అనకాపల్లి, కాకినాడ రూరల్ లో పవన్ క్యాంపెయిన్ చేయనున్నారు. ఏప్రిల్ 9న మరోసారి పిఠాపురంలో పవన్ ప్రచారం చేయడానికి ప్లాన్ చేశారు.

### పవన్ తొలి విడత ప్రచార షెడ్యూల్

మార్చి 30 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పిఠాపురం
ఏప్రిల్ 3 – తెనాలి
ఏప్రిల్ 4 – నెల్లిమర్ల
ఏప్రిల్ 5 – అనకాపల్లి
ఏప్రిల్ 6 – యలమంచిలి
ఏప్రిల్ 7 – పెందుర్తి
ఏప్రిల్ 8 – కాకినాడ రూరల్
ఏప్రిల్ 10 – రాజోలు
ఏప్రిల్ 11 – పి.గన్నవరం
ఏప్రిల్ 12 – రాజా నగరంటీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి ఏపీలో ఎన్నికలకు వెళు న్నాయి. మరోవైపు అధికార పార్టీ వైసీపీ సింగిల్ గా పోటీ చేస్తోంది. వైనాట్ 175 అని ఏపీ సీఎం వైఎస్ జగన్, ఏపీ మంత్రులు, వైసీపీ నేతలు ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. మార్చి 16న దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రచారంలో వాలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనకూడదని.. ఎవరైనా ప్రచారం చేశారని గుర్తిస్తే చర్యలు తీసుకుంటామని ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి ముకేశ్ కుమార్ మీనా హెచ్చరించారు.

# కడియంపై గులాబీనేతల ఫైర్

**వరంగల్ :** స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓ చీడ పురుగు అని వరంగల్ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. వరంగల్‌లో మీడియా సమావేశం పెట్టిన బీఆర్ఎస్ నేతలు కిడయంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరి పదేండ్ల కాలంలో ఎన్నో పదవులు అనుభవించారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆ గౌరవం కేసీఆర్ కల్పించారన్నారు.శనివారం స్టేషన్ ఘన్‌పూర్‌లో మీటింగ్ పెడుతున్నాం. మీరు లేనప్పుడే స్టేషన్ ఘన్‌పూర్‌లో కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగిరింది. ఆనాటి టీఆర్ఎస్‌లో మీకు చావుదెబ్బ తగిలింది. 2001లో పార్టీ పుట్టినప్పుడే అన్ని మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీలు గెలిచాం. గులాబీ కోటలో చీడ పురుగుల్లా వచ్చి.. కోటను నాశనం చేసేందుకు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. శనివారం స్టేషన్ ఘన్‌పూర్ మీటింగ్ బ్రహ్మాండంగా సక్సెస్ అవుతుంది. అందరూ కేసీఆర్ వెంటే ఉంటారు అని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. పదేండ్ల కాలంలో ఏ ఒక్క రోజు కూడా కడియం ఖాళీ లేరు. ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశం ఇచ్చారు కేసీఆర్. పార్టీ నాయకులు అహర్నిశలు కష్టపడి, పని చేసి ఎంపీగా గెలిపించారు. ఇతర నాయకులు మీ కోసం ఎంతో త్యాగం చేశారు. ఆత్మ విమర్శ చేసుకోవాలి. మీరు టీఆర్ఎస్‌లోకి వచ్చినప్పుడు మీతో పది మంది కూడా రాలేదు. ఇవాళ మీతో పది మంది కూడా రారు. నిత్యం విలువల గురించి మాట్లాడటం బంద్ పెట్టాలి. మీరే పునీతులు అని ఇతరులు అపవిత్రులు అనే మాటలు ఇక చెల్లవు అని కడియం శ్రీహరిని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.కడియం శ్రీహరి కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్‌పూర్ టికెట్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్‌లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలన్నారు. కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. ఆయన ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు.
కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు. ఆయన ఎంతో మందిని బలిపశువులను చేశారని విమర్శించారు. కడియం కావ్య తీరు బాధ కలిగించిందని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. శ్రీహరి నమ్మక ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వరంగల్‌లో జరుగుతున్ పరిణామాలకు కడియం బాధులని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా రాజకీయాలను కడియం భ్రష్టుపట్టించాని ఫైర్ అయ్యారు. గులాబీ కోటలో చీడపురుగులా కడియం చేరారని విమర్శించారు. ఆయనకు సిగ్గు, శరం ఉంటే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఈటల సమక్షంలో భాజపాలో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ భాజపా అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ భాజపా ఎంపి అభ్యర్థి ఈటలరాజేందర్ సమక్షంలో భాజపాలో చేరారు. రికలు..
ఈ సందర్భంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, సకరబోయిన రజిత వెంకటేష్ లను ఈటల రాజేందర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్ల కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కౌన్సిలర్ సరస్వతి మోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కృష్ణా గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు ఉషిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చేసిన మీ ప్రభుత్వానికి రాఖీ కట్టండి

ఈ మోసాలను, కుట్రలను వీటన్నింటిని ఎదుర్కొంటూ పేదల భవిష్యత్‌కు అండగా నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. సిద్ధమంటూ లేచే ప్రతి చేయి, ప్రతి గుండె ఐదేళ్లుగా మంచి జరిగిందని చెబుతున్నాయన్నారు. మా ప్రభుత్వ బడులు బాగుపడ్డాయని ప్రతి గుండె చెబుతోందన్నారు. జెండాలు జతకట్టిన వారిని ఓడించేందుకు మీరంతా సిద్ధమా అని పిలుపునిచ్చారు. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దామన్నారు. రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. అమ్మ ఒడి, విద్యాదీవెన ద్వారా పిల్లలను ప్రోత్సహిస్తున్నాం. పిల్లల చదువు గురించి గతంలో ఏ పాలకులు పట్టించుకోలేదు. పేదరికం నుంచి బయటపడాలంటే పిల్లలు చదువుకోవాలి. విద్యారంగాన్ని విస్మరించిన టీడీపీకి ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. ధనికులకు అందే చదువునే పేదలకు కూడా అందిస్తున్నామన్నారు. మహిళల కోసం గత ప్రభుత్వం ఒక్క పథకం కూడా తీసుకురాలేదు. కూటమి పేరుతో కుట్రలు చేస్తున్నారు. ఎన్ని కుట్రలు చేసినా మళ్లీ మనమే గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఇంగ్లీష్ మీడియం వద్దని అడ్డుకున్నవారికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే అడ్డుకున్నవారికి ఎస్సీలను అవమానించినవారికి రాజకీయ భవిష్యత్ లేకుండా చేయాలన్నారు. బీసీల తోకలు కత్తిరిస్తామన్నవారికి తోకలు కత్తిరించాలన్నారు. మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తున్నవారికి బుద్ధి చెప్పాలని పిలుపిచ్చారు. ఇప్పుడు కూడా దత్తపుత్రుడిని, ఢిల్లీ నుంచి మోదీని తెచ్చుకున్నాడు. చంద్రబాబు పేరు చేప్తే వెన్నుపోట్లు మోసాలే గుర్తుకొస్తాయన్నారు. మళ్లీ మోసం చేసేందుకు బాబు రంగురంగుల మేనిఫెస్టోతో వస్తున్నారని ఆరోపించారు. '2014లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదు. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు, చేశాడా? ఇంటికో ఉద్యోగం అన్నాడు, ఇచ్చాడా? అని జగన్ ప్రశ్నించారు. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు, ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్లు స్థలం ఇస్తానన్నాడు ఇచ్చాడా? ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు, నిర్మించాడా?. ఇంత మోసం చేసిన బాబు మళ్లీ సూపర్ సిక్స్ అంటూ వస్తున్నాడు. ఇలాంటి మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# టీడీపీది విజన్ , వైసీపీ ది పాయిజన్

ఆ వ్యక్తి సీఎం అవుతారని నేను ఏనాడూ ఊహించలేదు. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలను జగన్ తరిమికొట్టారు. వైసీపీ నేతలు ప్రజల ఆస్తులు కబ్జా చేస్తున్నారు. ఎదురు తిరిగిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారు. వారి వేధింపులు తాళలేక పలువురు ఆత్మహత్య చేసుకున్నారు. దళారీ వ్యవస్థకు బీజం వేసిన వ్యక్తి జగన్. వైసీపీ నేతలు వస్తుంటే జనం పారిపోతున్నారు. కృష్ణపట్నం పోర్టు ఏమైందో ప్రజలు చూశారు. అధికారం అహంకారంతో అందరికీ అన్నం పెట్టే అన్నా క్యాంటీన్లు రద్దు చేశారు. దేశంలోనే అత్యంత ధనిక సీఎం జగన్. ఏపీలోనే ఎక్కువ మంది పేదలున్నారు. పేదవారు ఎవరో పెత్తందారులు ఎవరో ప్రజలు తెలుసుకోవాలి. మేము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. పిల్లలు, యువత భవిష్యత్తుకు నాది గ్యారెంటీ' అంటూ చంద్రబాబు భరోసా ఇచ్చారు.

### టీడీపీతోనే భవిష్యత్తు

రాష్ట్ర ప్రజలకు టీడీపీ వల్లే భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు అన్నారు. ఎన్డీయే అన్ స్టాపబుల్ అని ఎటు చూసినా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని చెప్పారు. 'ఎన్టీఆర్ టీడీపీని ప్రారంభించిన గొప్ప రోజు ఇది. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే ఆయన పార్టీని స్థాపించారు. తెలుగు జాతికి ఈ రోజు ఎంతో గొప్పది. ప్రజలకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు నేను మీ ముందుకు వచ్చాను. సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బాదుడే బాదుడు. నిత్యావసరాల ధరలు పెరిగాయి. చెత్తపై కూడా పన్ను వేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు. డీఎస్సీని పూర్తిగా ఇవ్వలేదు. ఐదేళ్లలో అంతా నష్టపోయారు. నేను సీఎంగా ఉన్నప్పుడు 9 సార్లు డీఎస్సీ వేశాం. పేద పిల్లలు ఉన్నత విద్య చదువుకునేలా ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చి ప్రోత్సహించాం. జాబు కావాలంటే బాబు రావాలి. టీడీపీ అధికారంలోకి వస్తే పోలీస్ రిక్రూట్ మెంట్ కూడా నిర్వహిస్తాం. మత్స్యకారులను ఆదుకుంటాం. ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 తల్లికి వందనం కింద రూ.15 వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, దీపం పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. సీఎం జగన్ హయాంలో రాష్ట్రాన్ని అప్పులమయంగా మార్చారు. ప్రజల కోసమే జనసేన, బీజేపీతో పొత్తు పెట్టుకున్నాం. ఎన్నికల్లో టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలి.' అని చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ డీసీసీ రాధాకిషన్ రావుకు 14 రోజులు రిమాండ్

టెలిగ్రాఫ్ చట్టాన్ని జత చేస్తూ నాంపల్లి కోర్టులో మెమో దాఖలు చేశారు. అయితే, దేశంలో అతి తక్కువ కేసుల్లోనే ఈ టెలిగ్రాఫ్ చట్టాన్ని ప్రయోగించడం గమనార్హం. ఇప్పటి వరకు అధికార దుర్వినియోగం, ప్రభుత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని ధ్వంసం చేసిన కేసుల్లోనే నిందితులు ప్రణీత్ రావు, తిరుపతన్న, భుజంగరావును విచారించారు. ఈ నేపథ్యంలోనే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య ఈ కేసు విషయమై మాటల తూటాలు పేలుతున్నాయి. ఫోన్ ట్యాపింగ్ చేసిన నిందితులకు జైల్లో చిప్పకూడు తప్పదంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్‌కు ఐటీ శాఖ నోటీసులు

సుప్రీంకోర్టుని ఆశ్రయించాలని భావిస్తోంది కాంగ్రెస్. అయితే ఇదంతా బీజేపీ చేస్తున్న పనే అని ఆరోపిస్తోంది ఆ పార్టీ.ఇదే సమయంలో జైరాం రమేశ్ ఎలక్టోరల్ బాండ్స్ కేసు గురించీ ప్రస్తావించారు. డొల్ల కంపెనీలను సృష్టించి వాటి ద్వారా పెద్ద ఎత్తున విరాళాలు రాబట్టుకున్నారని ఆరోపించారు. ఓ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌ని వినియోగించి డేటాని మానిప్యులేట్ చేశారని మండి పడ్డారు. ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో పెట్టిన డేటాని బీజేపీయే పోస్ట్ చేసిందని అన్నారు.

# కేకే ఘర్ వాపసీ

ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌ను కుటుంబమే నడిపిస్తుందనే భావన ప్రజల్లో ఉందని కేకే చెప్పారు. ఏం చేసినా కేడర్‌ను దూరం చేసుకోకూడదని సూచించారు. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ ఇచ్చిన గౌరవం మరిచిపోలేనన్నారు కేకే. అయితే, కొన్ని సరి చేసుకోవాల్సినవి బీఆర్ఎస్సరి చేసుకోలేదని అభిప్రాయపడ్డారు. ఏదేమైనా తాను ఘర్ వాపస్ కావాలని నిర్ణయించుకున్నట్లు కేశవరావు తెలిపారు. కాగా, ఇటీవల కేశవరావు ఇంటికి వెళ్లిన దీపాదాస్ మున్షీ, కేకేతోపాటు ఆయన కుమార్తె విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత విజయలక్ష్మితోపాటు కేకే కూడా తాము కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. అయితే, తన కుమారుడు విప్లవ్ మాత్రం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తనకు కేసీఆర్ అంటే గౌరవం ఉందని తనకు వారు గౌరవం ఇచ్చారని చెప్పుకొచ్చారు.

# వ్యవసాయ పురోగతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేయడానికి ఆర్‌బీఐ, బ్యాంకులతో కలిసి విధివిధానాల రూపకల్పన చేస్తున్నామని మంత్రి తుమ్మల వివరించారు. ఎన్నికల కోడ్ రావటంతో.. ఈ రుణమాఫీకి సంబంధించిన గైడ్ లైన్స్ లోక్ సభ ఎలక్షన్స్ అయిన వెంటనే ప్రకటిస్తామని తెలిపారు.మరోవైపు.. 2023-24 యాసంగికి సంబంధించి శుక్రవారం నాటికి 64,75,819 మంది రైతులకు రైతుబంధు నిధులు విడుదల చేసినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటి వరకు 92.68శాతం అన్నదాతల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమయ్యాయన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క ఏడాది కూడా రైతుబంధు నిధులు 3 నెలల కంటే తక్కువ రోజుల్లో వేయలేదని చెప్పుకొచ్చారు.2018-19 వానాకాలంలో 4 నెలల 5 రోజుల్లో వేస్తే.. అదే ఏడాది యాసంగిలో 5 నెలల 11 రోజులు పట్టిందన్నారు.
ఇక.. 2019-20 వానాకాలంలో 4 నెలల 10 రోజుల్లో వేస్తే.. యాసంగిలో 1 నెల 19 రోజుల్లో వేసిందన్నారు. 2020-21 వానాకాలంలో 5 నెలల 16 రోజులు పడితే.. యాసంగిలో 2 నెలల 24 రోజులు పట్టిందని.. 2022-23 వానాకాలంలో 2 నెలల 8 రోజులు, యాసంగిలో 4 నెలల 28 రోజులు, 2023 -24 వానాకాలంలో 3 నెలల 20 రోజులు పట్టిందని మంత్రి పేర్కొన్నారు. మరోవైపు ప్రభుత్వంలో ఉన్నపుడు ఏ రోజూ పంట పొలాలు సందర్శించని బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు రైతులపై ఎక్కడలేని ప్రేమ కురిపిస్తున్నారంటూ తుమ్మల విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల ముందు ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టి కేవలం సగం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు అన్యాయం జరిగిపోయిందంటూ మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం నెలకొన్న కరువు పరిస్థితులను కూడా రాజకీయం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానంటూ అసహనం వ్యక్తం చేశారు.

# జగన్‌ను ఫాలో అవుతున్న రేవంత్

వీడారు. వైసీపీతోపాటు బీజేపీలో చేరారు. అప్పటి నుంచి టీడీపీపై దెబ్బ మీద దెబ్బ పడుతూనే ఉంది. గత రెండేళ్ల క్రితం వరకు ఇంకా చెప్పాలి అంటే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనురాధ, శ్రీకాంత్ రెడ్డి, చిరంజీవి గెలిచేంత వరకు టీడీపీ నిస్తేజంగానే ఉంది. తర్వాత సైకిల్ గేర్ మార్చింది.

### కేసుల మీద కేసులు

వలసల పర్వం ఇలా ఉంటే తలనొప్పిగా కేసుల బెడద. అవును టీడీపీ నేతలను కేసులు ఉక్కిరిబిక్కిరి చేశాయి. అచ్చెన్నాయుడు, నారాయణ, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమా ఇలా చాలా మంది కేసులను ఎదుర్కొన్నారు. కొందరు జైలుకు కూడా వెళ్లివచ్చారు. వీటిన్ని దీటుగా ఎదుర్కొని నిలబడి కలబడదామన్న టైంలో చంద్రబాబును అరెస్టు చేసింది ప్రభుత్వం. అది పార్టీ శ్రేణులను మరింత కుంగదీసింది. చంద్రబాబు జైలు నుంచి విడుదలైనంత వరకు కేడర్‌లో అయోమయంలో ఉంది.

### అవి సీన్స్ బీఆర్ఎస్‌లో

ఇప్పుడు అదే పరిస్థితి తెలంగాణలో బీఆర్ఎస్ ఎదుర్కొంటోంది. కచ్చితంగా మూడోసారి అధికారంలోకి వస్తున్నామని కేడర్ బలంగా నమ్మింది. నాయకులు కూడా అదే ధోరణితో కష్టపడ్డారు. కానీ ప్రజల నాడిని పట్టుకోలేకపోయారు. చివరకు గెలుపు ముంగిట బోల్తా పడ్డారు. టీడీపీ మాదిరిగానే గులాబీ శ్రేణులకు పెద్ద షాక్ అని చెప్పుకోవాలి.

### ఉద్యమం టు అధికారం

గతంలో ఎప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా పని చేసే అనుభవం లేకపోవడం, అలాంటి పరిస్థితి కూడా లేని బీఆర్ఎస్ అనేక ఎదురుదెబ్బలు తింటోంది. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఉద్యమం పేరుతో ఎప్పుడూ అధికార పక్షం కంటే రెండు మూడు రెట్లు పై స్థాయిలోనే ఉండేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్షంలో కూర్చున్నప్పటికీ సభను శాసించే స్థాయిలో కలబడేది. అదే పోరాటాన్ని కొనసాగించి రాష్ట్రం వచ్చిన తర్వాత అధికారంలోకి వచ్చింది.

### బలుపు కాదు వాపు

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చాలా బలంగా కనిపించింది. అధికారం పోవడంతో అదంతా వాపు అని అర్థమవుతుంది. దీంతో నేతలంతా పార్టీనీ వీడటం మొదలు పెట్టారు. మొదట్లో అధికార పార్టీని బలంగా ఢీ కొట్టిన నేతలే ఇప్పుడు కారు దిగిపోతున్నారు. చేయి అందుకుంటున్నారు. దానం, రంజిత్ రెడ్డి లాంటి వారు వెళ్లినా పెద్దగా ఇబ్బంది పడని బీఆర్ఎస్ కేకే, కడియం లాంటి సీనియర్లు వెళ్లడంతో డిఫెన్స్‌లో పడింది. అందులో లోక్‌సభ అభ్యర్థిగా బరిలో ఉన్న వ్యక్తి పార్టీకి రాజీనామా చేసి వెళ్లడం పెద్ద దెబ్బగానే చూడాల్సి ఉంటుంది. కేకే ఫ్యామిలీ, కడియం ఫ్యామిలీతోనే ఇది ఆగిపోదని ముందు ముందు మరిన్ని సంచలనాలు చూడాల్సి ఉంటుందనే మాటలు బలంగా వినిపిస్తున్నాయి.

### ఢిల్లీ పర్యనట తర్వాత స్పీడప్

పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్ఎస్ చేస్తున్న కామెంట్స్‌కు రేవంత్ రెడ్డి గట్టిగా బదులిస్తున్నారు. మీ పార్టీ ఉంటుందో లేదో చూసుకోండనే సంకేతాలు పంపిస్తున్నారు. అందుకే సీనియర్లను చాలా మందిని పార్టీలోకి తీసుకుంటున్నారు. ఈ మధ్యే ఢిల్లీ వెళ్లిన రేవంత్ నేతల చేరికకు గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారు. అప్పటి నుంచి ఈ వలస పర్వం ఊపందుకుంది.

### విమర్శలు ప్రతి విమర్శలు

బీఆర్ఎస్ నుంచి వలస పర్వం కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదు బీజేపీలోకి కూడా నేతలు వెళ్తున్నారు. ఇది పార్టీని తీవ్రమైన ఒత్తిడిలో పడేస్తుంది. పార్లమెంట్ ఎన్నికల టైంలో కేడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. వెళ్లిపోతున్న నేతలపై కేటీఆర్, హరీష్ తీవ్ర విమర్శలు చేస్తున్నప్పటికీ అటు నుంచి కూడా అదే స్థాయిలో ప్రతి విమర్శలు వస్తున్నాయి.

### కేసులు సరే సరి

నేతలు వలసు ఓ వైపు సలుపుతుంటే కేసుల బెడద మరోవైపు వణుకుపుట్టిస్తోంది. అన్నింటికంటే కవిత అరెస్టు మరింత ఇబ్బంది పెడుతోంది. మద్యం కుంభకోణం కేసులో కవిత అక్రమాలకు పాల్పడ్డారని ఆమెను ఈడీ అరెస్టు చేసింది. ఎన్నికల ముందు ఈ అరెస్టుతో పార్టీ కేడర్ కాస్తషేక్ అయింది. ఈ అరెస్టు జరుగుతుందని ముందు నుంచి కేడర్ ప్రిపేర్డ్‌గా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందే జరుగుతుందని అంతా అనుకున్నారు కానీ ఊహించని విధంగా పార్లమెంట్ ఎన్నికల ముందు అరెస్టు అయ్యారు.

### ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు

కవిత అరెస్టు ఓవైపు సమస్యగా మారితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం పెను దుమారానికి కారణయ్యేలా కనిపిస్తోంది. ఓ మాజీ డీఎస్పీ నుంచి మొదలైన ఈ కేసు ఏ తీరానికి చేరుతుందో అన్న చర్చ నడుస్తోంది. వీటికి తోడు వివిధ జిల్లాలో తమ భూములు కబ్జా చేశారని బీఆర్ఎస్ నాయకులపై ఫిర్యాదులు అందుతున్నాయి. ఇప్పటి వరకు ఏపీలో మాత్రమే చూసిన ఈ రాజకీయం ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోంది. బీఆర్ఎస్ నేతలపై ఒకేసారి కేసుల ఉచ్చు బిగుసుకుంటోంది. ఇలా అన్ని వైపుల నుంచి అష్టదిగ్బంధనంలో ఇరుక్కుంది బీఆర్ఎస్.

### సైకిల్ ఇలా కారు ఎలా?

ఏడాది క్రితం వరకు చంద్రబాబు పరిస్థితి కూడా ఇలానే ఉండేది. అక్కడ పవన్ కల్యాణ్ మద్దతు, కీలకమైన నేతల అండతో సైకిల్ తిరిగి ట్రాక్ఎక్కింది. చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత పరిణామాలు మారాయి. మరి తెలంగాణలో కేసీఆర్ వద్ద ఉన్న స్ట్రేటజీ ఏంటి... ఉన్న సంక్షోభం బయటపడటానికి అనుసరించాల్సిన ఉపాయం ఏదైనా ఉందా అనే చర్చ నడుస్తోంది. కేసుల భయం కావచ్చు, పార్టీపై ఉన్న అసంతృప్తి కావచ్చు, పదవులపై ఆశ కావచ్చు. ఏమైనా సరే కారు దిగిపోతున్న వారితో పార్టీకి నష్టం అయితే జరుగుతుంది. దాన్ని నివారించడానికి ఏం చేయబోతున్నారు. ఇక్కడ కేటీఆర్, హరీష్ లాంటి నేతలు కేసీఆర్‌కు అండగా ఉండటం ప్లస్ అవుతుంది. ముగ్గురు కలిసి చక్రం తిప్పి కారును రాజకీయ హైవేపై పెట్టకపోతారా అని కేడర్ ఆశగా ఎదురు చూస్తోంది.

# కేటీఆర్ చర్లపల్లి జైలులో చిప్పకూడు తింటాడు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్‌లో వాల్మీకి బోయలతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపిం వ్యవహారంపై స్పందించారు. గత ప్రభుత్వంలో ఫోన్ ట్యాపింగ్ చేసి భార్యాభర్తలు ఏం మాట్లాడుకున్నారో కూడా విన్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ గురించి మాట్లాడుతూ కొంతమంది ఫోన్లు ట్యాప్ చేశామని, అందులో తప్పేంటీ అంటూ కేటీఆర్ బరితెగించిన మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఒకవేళ అలా చేసి ఉంటే కేటీఆర్ చర్లపల్లి జైలులో చిప్పకూడు తినాల్సి వస్తుందంటూ రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరుగుతుందని తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఫిర్యాదు చేశానని కానీ అధికారులు ఎవరూ పట్టించు కోలేదన్నారు రేవంత్ రెడ్డి. పొరపాట్లు చేయ్యొద్దని చెప్పినా అధికారులు వినిపించుకోకుండా ఫోన్లు ట్యాపింగ్ చేశారని ఇప్పుడు జైలుకు వెళ్తున్నారని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బరితెగించి మాట్లాడుతున్నారని ఇప్పటికైనా అహంకారం తగ్గించుకోవాలని హితవు పలికారు. కుటుంబ సభ్యుల ఫోన్ కాల్స్‌ను ట్యాప్ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ఎవరైనా వేరే వాళ్ల కుటుంబ సభ్యుల కాల్స్ వింటారా అని నిలదీశారు. భార్య, భర్తల మధ్య ఫోన్లు వినే దుర్మార్గానికి గత ప్రభుత్వం పాల్పడిందన్నారు. మంది సంసారాల్లో వేలు పెట్టి చూడాల్సిన అవసరం కేటీఆర్‌కు ఎందుకు వచ్చిందంటూ నిలదీశారు రేవంత్ రెడ్డి. ఇదిలా ఉంటే తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ సర్కార్ అమలు చేసిన పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. ఢిల్లీలో ఇతర రాష్ట్రాల నేతలను కలిసినప్పుడు తెలంగాణ గురించి చర్చించుకుంటున్నారని వివరించారు.

100 రోజుల పాటు పూర్తిగా అభివృద్ధిపైనే దృష్టి సారించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ పాలనకు భిన్నంగా నేడు ప్రజలు సచివాలయానికి వెళ్లి సమస్యలు చెప్పే పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవబోతోందని జోస్యం చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో పాలమూరులో కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.
మహబూబ్ నగర్ జిల్లాకు డీకే ఆరుణ ఏం సాధించారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని దెబ్బ తీయాలని బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఏకం అయ్యారని ఆరోపించారు.



# మా సినిమా హిట్ కొట్టడం ఖాయం

## పార్టీ ఇవ్వాల్సిందేనన్న రష్మిక మందన్నా




టాలీవుడ్ నటుడు విజయ్ దేవరకొండ మృణాళ్ ఠాకూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్' . పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 05న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ ట్రైలర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ట్రైలర్‌పై రష్మిక ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 'ఫ్యామిలీ స్టార్' చాలా బాగుంది. నాకు చాలా ఇష్టమైన విజయ్ దేవరకొండ, పరశురామ్.. 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఏప్రిల్ 5 కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నా. మీరు తప్పకుండా హిట్ కొడతారు. హిట్ కొట్టిన తర్వాత నాకు పార్టీ కావాలని అంటూ రష్మిక పోస్ట్ పెట్టింది. కాగా దీనిపై విజయ్ రిప్లయ్ ఇస్తూ క్యూటెస్ట్ అంటూ పెట్టాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# మరో సినిమాకు సైన్ చేసిన విశ్వక్‌సేన్



టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ఒకటి విశ్వక్ సేన్ 10. రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్‌తో ఇప్పటికే అప్‌డేట్ అందించారు మేకర్స్. శుక్రవారం విశ్వక్‌సేన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ మూవీకి మెకానిక్ రాకీ టైటిల్‌ను ఫైనల్ చేశారు.తాజా టైటిల్ లుక్ చూస్తుంటే మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో ఈ సారి బాక్సాఫీస్ గట్టిగానే దండయాత్ర చేసేందుకు రెడీ అవుతున్నట్టు అర్థమవుతోందంటున్నారు సినీ జనాలు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రాన్ని ఎస్‌ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తుండగా.. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. విశ్వక్ సేన్ దీంతోపాటు ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వంలో విశ్వక్ సేన్ 11వ సినిమాగా వస్తున్న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరిలో నటిస్తున్నాడు. ఈ ప్రాజెక్ట్‌ను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. నేహా శెట్టి, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో 12 చిత్రంలో నటిస్తున్నాడు.

# టిల్లు స్క్వేర్.. తరహాలో డిజె టిల్లు

## లిప్‌లాక్‌లతో కట్టిపడేసిన అనుపమ



సిద్ధు జొన్నలగడ్డ, అనుపమ పరమేశ్వర్ జంటగా నటించిన రొమాంటిక్ క్రైమ్ కామెడీ టిల్లు స్క్వేర్. 'డీజే టిల్లు' చిత్రంతో ఒక్కసారిగా సినీప్రియుల్లో భారీ క్రేజ్ సంపాదించుకున్నాడు సిద్ధు జొన్నలగడ్డ. ఆ సినిమాలో టిల్లుగా అతడు చేసిన అల్లరి అందర్నీ కడుపుబ్బా నవ్వించింది. దీంతో ఇప్పుడా పాత్రతో మరోమారు థియేటర్లలో నవ్వులు పూయించేందుకు 'టిల్లు స్క్వేర్' వచ్చేశాడు. ఈసారి ఇందులో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. టీజర్, ట్రైలర్లలో చూపించిన కంటెంట్ 'డీజే టిల్లు' తరహాలోనే వినోదాత్మకంగా ఉండటం.. విడుదలకు ముందే పాటలు కూడా మంచి ఆదరణ దక్కించుకోవడంతో అందరి దృష్టి ఈ సీక్వెల్‌పైనా పడింది. రాధిక (నేహాశెట్టి)తో పాత పంచాయితీ ముగిశాక టిల్లు (సిద్ధు జొన్నలగడ్డ) సొంతంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ప్రారంభిస్తాడు. పాత గొడవలన్నీ మర్చిపోయి మళ్లీ తనదైన శైలిలో సరదాగా జీవితాన్ని కొనసాగించే ప్రయత్నం చేస్తుంటాడు. సరిగ్గా అప్పుడే అతని జీవితంలోకి లిల్లీ (అనుపమ పరమేశ్వరన్) అనే మరో అందమైన అమ్మాయి ప్రవేశిస్తుంది. వాళ్లిద్దరూ అనుకోకుండా ఓ పబ్‌లో కలుసుకుంటారు. ముందు టిల్లు ఆమెతో మాట కలుపుతాడు. అతడి మాటలు.. వ్యవహారశైలి నచ్చి ఆమె తనతో పెదవి కలుపుతుంది. అంతే.. అదే రాత్రి ఇద్దరూ ఒక్కటవుతారు. కట్ చేస్తే తెల్లారేసరికి గదిలో ఒక లెటర్ పెట్టి లిల్లీ అక్కడ్నుంచి వెళ్లిపోతుంది. కానీ, ఆ ఒక్క పూటలోనే ఆమెను మనసంతా నింపేసుకున్న టిల్లు ఆ ఆలోచనలతో పిచ్చివాడైపోతాడు. ఆమెను వెతికి పట్టుకోవడం కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తాడు. ఈ క్రమంలో నెల తర్వాత లిల్లీ ఓ ఆస్పత్రిలో టిల్లుకు ఎదురుపడుతుంది. తను గర్భవతినని చెప్పడంతో టిల్లు షాకవుతాడు. ఆ తర్వాత తనని పెళ్లి చేసుకుంటానని చెప్పి ఇంటికి తీసుకొస్తాడు. ఈలోపు మళ్లీ టిల్లు పుట్టినరోజు వస్తుంది. ఆరోజు లిల్లీ అతన్ని తన అపార్ట్‌మెంట్‌కు రావాలని కోరడంతో తను అక్కడికి వెళ్తాడు. తీరా చూస్తే అది రాధిక (నేహా శెట్టి) ఫ్లాట్. మరి అక్కడికి వెళ్లాక టిల్లుకు ఎదురైన సమస్య ఏంటి? రాధిక, లిల్లీకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? దుబాయ్ నుంచి వస్తున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ షేక్ మహబూబ్ (మురళీశర్మ)కు ఈ కథకు ఉన్న లింకేంటి? అతన్ని చంపాల్సిన మిషన్‌లోకి టిల్లు ఎందుకొచ్చాడు? అన్నది మిగతా కథ. సీక్వెల్ కథ కూడా తొలి భాగం తరహాలోనే సింపుల్ లైన్‌లో సాగిపోతుంది. కాకపోతే మరోసారి టిల్లు పాత్రే ఆ సాధారణమైన కథను అసాధారణమైన నటనతో అద్భుతంగా నిలబెట్టేసింది.లిల్లీ పాత్ర పరిచయ సన్నివేశాలు.. టిల్లు ఠక్కున ఆమె మాయలో పడిపోవడం.. ఒక్క రాత్రిలోనే ఇద్దరూ ఒక్కటవ్వడం.. ఇలా అంతా రాధిక ఎపిసోడ్ మరోసారి లిల్లీ వెర్షన్‌లో పునరావృతమవుతున్నట్లు అనిపిస్తుంది. ఇక టిల్లు తన బర్త్‌డే పార్టీని వదిలేసి లిల్లీని వెతుక్కుంటూ పాత రాధిక అపార్ట్‌మెంట్‌కే వెళ్లడం.. ఆరోజు చేదు జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ మళ్లీ అదే సమస్యలోకి దిగడం ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత నుంచే ఈ కథలో కొత్త కోణం బయటకొస్తుంది. నిజానికి ఈ మధ్యలో సాగే తతంగమంతా కొందరికి పాత కథను మళ్లీ చూస్తున్నామన్న అనుభూతి కలిగించినా టిల్లు పాత్ర చేసే అల్లరితో అదంతా కొట్టుకుపోతుంది. ఇక ద్వితీయార్ధం షేక్ మహబూబ్ అలీని పట్టుకునే మిషన్ నేపథ్యంలో సాగుతుంది. అంత పెద్ద క్రిమినల్‌ను చంపడానికి టిలులాంటి సాదారణ వ్యక్తితో ఎలాంటి సాహసాలు చేయిస్తారన్న ఆసక్తి అందరిలోనూ కలుగుతుంది. నిజానికి ఆ ప్రయత్నం మరీ అంత థ్రిల్లింగ్‌గా సాగకున్నా ఎక్కడా బోర్ కొట్టించదు. టిల్లు పాత్రలో సిద్ధు జొన్నలగడ్డ తనదైన నటనతో మరోసారి కట్టిపడేశాడు. లిల్లీ పాత్రలో అనుపమ తెరపై చాలా హాట్‌గా కనిపించింది. లిప్‌లాక్‌ల విషయంలో మొహమాట పడకుండా నటించింది. టిల్లు తల్లిదండ్రుల పాత్రలూ నవ్వులు పంచాయి. రాధిక పాత్రలో నేహా శెట్టి అతిథిలా తళుక్కున మెరిసింది. అలాగే ప్రియాంక జవాల్కర్ కూడా ఓ చిన్న పాత్రలో మెరిసింది. సినిమాలోని రెండు పాటలు తెరపైనా కనువిందు చేస్తాయి. భీమ్స్ నేపథ్య సంగీతం చక్కగా కుదిరింది. కూర్పు బాగా కుదిరింది. నిడివి తక్కువ ఉండటం కలిసొచ్చే అంశం. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.

# వరుస సినిమాలతో బిజీగా సూర్య



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ప్రస్తుతం శివ దర్శకత్వంలో కంగువ సినిమా చేస్తుండగా.. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు ఆకాశం నీ హద్దురా ఫేమ్ సుధా కొంగరతో సూర్య43కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. దీనికి సంబంధించిన అప్‌డేట్ రావాల్సి ఉంది. కాగా ఈ రెండు ప్రాజెక్టులు లైన్‌లో ఉండగానే తమిళ సూపర్ స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తో సూర్య 44 సినిమా చేసేందుకు ఓకే చెప్పాడు సూర్య. తాజాగా ఈ ఇంట్రెస్టింగ్ సినిమాకు సంబంధించిన కొత్త అప్‌డేట్ తెరపైకి వచ్చింది. ఈ మూవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అశోక్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు తక్కువ సమయంలోనే ఓకే అయింది. ఈ మూవీ షూటింగ్ త్వరలోనే షురూ కానుంది. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణులను కార్తీక్ సుబ్బరాజ్ ÷నైల్ చేస్తారని చెప్పారు. అంతేకాదు తాజా టాక్ ప్రకారం సూర్య 44 మల్టీస్టారర్‌గా వచ్చే అవకాశాలున్నాయి. సినిమా స్లాట్‌ను కార్తీక్ సుబ్బరాజు ఇప్పటికే సిద్ధం చేశాడట. ఈ చిత్రాన్ని 2025 పొంగళ్ కానుకగా విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూర్య 44 ఏ జోనర్‌లో రాబోతుందనే దానిపై రాబోయే రోజుల్లో క్లారిటీ రానుందని సమాచారం. సూర్య44 సినిమాను సూర్య హోంబ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్టు సమాచారం. మరోవైపు ఇప్పటికే లాంఛ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సూర్య, బాబీడియోల్ పోటీ పడి మరీ తమలోని కొత్త యాంగిల్‌ను పరిచయం చేయబోతున్నట్టు గూస్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలతో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్.

# ప్రతినిధి-2 గా వస్తోన్న నారా రోహిత్




దాదాపు ఆర పుష్కరం తర్వాత నారా రోహిత్ నటిస్తున్న చిత్రం ప్రతినిధి 2 . 2014లో విడుదలై ఓ కల్ట్ చిత్రంగా పేరు దక్కించుకున్న ప్రతినిధి సినిమాకు సీక్వెల్‌గా ఈ సినిమా తెరకెకక్కుతోండగా ప్రముఖ జర్నలిస్టు మూర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడం విశేషం. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు. అప్పటి ప్రతినిధి సినిమా స్టైల్‌లోనే ఈ సినిమా కూడా ఆద్యంతం ఔట్ అండ్ ఔట్ పొలిటికల్ థ్రిల్లర్ కథాంశంతోనే సమకాలీన రాజకీయాలపై సైటైర్లు వేస్తూ సాగనుంది.సినిమాలో దాదాపు అంతా సచిన్ ఖేడేకర్, జిష్ణు సేన్‌గుప్తా, రఘుబాబు, పృథ్వీ, అజయ్ ఘోష్, శ్రీకాంత్ అయ్యంగార్ వంటి పేరున్న నటులు నటిస్తుండడంతో సినిమాపై అంచనాలు మరింతగా పెంచేస్తున్నాయి. మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నారు. ముఖ్యంగా.. సినిమాలోని జనం కోసం బతికితే చచ్చాక కూడా బతికే ఉంటాం, ఓటు వేయండి.. లేదంటే ఈ దేశం వదిలి వెళ్ళిపోండి.. అది.. కుదరకపోతే చచ్చిపోండి.! వంటి డైలాగ్స్ అలోచింపజేసే విధంగా ఉండగా సోషల్ మీడియాలో పెద్ద రచ్చే చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అప్పటి ప్రతినిధి సినిమాకు ఏ మాత్రం తగ్గకుండా ప్రతినిధి 2 ఉంటుందని ఈ టీజర్ చూస్తేనే తెలిసిపోతుంది. టీజర్ విడుదల చేసిన కాసేపట్లోనే యూట్యూబ్‌లో,సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. సరిగ్గా ఏపీ ఎన్నికల సమయానికి దింపారని ఈ సమయంలో ఇలాంటి చిత్రం చాలా అవసరమంటూ చాలా మంది కితాబులిస్తున్నారు. సినిమా ఏప్రిల్‌లో విడుదల కానుంది. మీరు ఇంతవరకు టీజర్ చూడలేదా ఇప్పుడే చూసేయండి మరి.. ఇంకా ఆలస్యమెందుకు.

# నటులు ఎక్కడైనా నటులే కదా



ఇందులో నార్త, సౌత్ భేదాలెందుకన్న ప్రియమణి

సౌత్ ఇండస్ట్రీ వర్సెస్ బాలీవుడ్ అనే చర్చ సినీ పరిశ్రమలో ఎప్పుడూ ఉంటుంది. ఇప్పటికే పలువురు తారలు ఈవిషయంపై స్పందించారు. తాజాగా నటి ప్రియమణి ఈ అంశంపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఈ వ్యాఖ్యలపై కొందరు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం దక్షిణాది నటీనటులు అన్ని భాషల్లోనూ సత్తా చాటుతున్నారు. సౌత్ ఇండియాకు సంబంధించిన పాత్ర కాబట్టి మీకు అవకాశమిస్తు న్నామని కొందరు బాలీవుడ్ దర్శకులు అంటుంటారు. త్వరలోనే ఈ ధోరణిలోనూ మార్పు రావాలని కోరుకుంటున్నా. మేము ఇక్కడి వాళ్లమే అయినా.. హిందీ భాషను అనర్గళంగా మాట్లాడగలం. అంతేకాదు అందంగా కూడా ఉంటాం. కాకపోతే మా రంగు నార్త్ వాళ్లంత ఫెయిర్‌గా ఉండదంతే. కానీ అది పెద్ద విషయమేమీ కాదు. సౌత్ నుంచి వచ్చే నటీనటులకు అన్ని భాషలపైనా అవగాహన ఉంటుంది. డైలాగులు చెప్పేటప్పుడు గ్లామర్ తప్పులు ఉన్నా.. భావోద్వేగాలను సరిగ్గా పండిస్తాం. అయినా.. నార్త్, సౌత్ అని వ్యత్యాసం చూడకూడదు. అందరూ భారతీయ నటీనటులే' అని అన్నారు. ఇక ప్రియమణి ప్రస్తుతం బాలీవుడ్‌లో బిజీ అయ్యారు. గతేడాది రెండు సూపర్ హిట్లు అందుకున్న ఆమె ప్రస్తుతం 'మైదాన్' కోసం ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. భారత దిగ్గజ ఫుట్‌బాల్ కోచ్ సయ్యద్ అబ్దుల్ రహీం జీవితం ఆధారంగా అమిత్‌శర్మ దీనిని తెరకెక్కించారు. జీ స్టూడియోస్, బోనీకపూర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది.

